18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | పేజీలు 15

# క్రీడలతో మానసికోల్లాసం

## జిల్లా ఎస్పీ పి.జగదీష్

**జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2024 ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు ఎంతో మానసి కోల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చుని... నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2024 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ స్పోర్ట్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో పాటు ఏడు సబ్ డివిజన్ల కు సంబంధించిన పోలీసు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా.. స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు

మిగతా 4లో




# రెవిన్యూ అధికారులే.. భూ కబ్జా..

## నకిలీ పత్రాలతో రూ.లక్షల భూమి స్వాహా చేశారన్న బాధితుడు

**అప్పటి విఆర్వో ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఏండ్లు గడుస్తున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కరిడికొండ గ్రామ రెవెన్యూలో బాచుపల్లి గ్రామంలో సర్వే నెంబర్. 158-B 0.20 సెంట్లు. 159-0.16సెంట్లు.160లో 0.20 భూమి మా తాతల తారంలోని అస్థి అనుభవంలో ఉన్నామని తెలిపారు.కాగా 160సర్వే నెంబర్0.20సెంట్లులో తమ ఇండ్లు నిర్మించుకోని జీవనం చేస్తున్నామ న్నారు. మిగిలిన 158-B0.25 సెంట్లు.159-B 16 సెంట్లు భూమిని గుత్తి రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్వో రాజేష్ మాకు పాసు పుస్తకాలు లేవని తెలుసుకోని 2022సంలో అప్పటి ఆర్ ఐ ఉదయ్ .కరిడికొండ విఆర్వో లావణ్య కలసి డబ్బులు కక్కుర్తి పడి మమ్మల్ని ఆర్ ఐ ఉదయ్ బేదిరించి మాకు సంబంధించిన భూమిని విఆర్వో రాజేష్ తండ్రి చిన్నాన్న పేరుతో పట్టదారు పాసు పుస్తకాలు చేయించి మాకు అన్యాయం చేశారన్నారు మాకు జరిగిన



ప్రజల భూ సమస్యలు పరిష్కారించాల్సిన రెవిన్యూ అధికారులే భూ కబ్జాలకు పాల్పడితే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని బాధిత రైతు రామచం ద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జా అయిన భూమి మాకు అప్పజెప్పి న్యాయం చేయాలని సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో తహశీల్దార్ డి.ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ..

మిగతా 2లో



## రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోండి

**ఆగిపోయిన వంతెనల పూర్తికి సహకరించండి**

**రైల్వే కేంద్ర సహాయ మంత్రికి ఎమ్మెల్యే కాలవ వినతి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో రైల్వేకు సంబంధించి వివిధ సమస్యలను పరిష్కరించాలని రైల్వే సహాయమంత్రి వి.సోమన్నను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. సోమవారం ఉదయం తుమకూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమన్నను కలిసిన కాలవ ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రధానంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం పట్టణంలో

మిగతా 2లో



## ధాన్యం తూకంలో రైతులకు మోసం

**కమిషన్ ఏజెంట్ ఎస్ గోపాల్**

**పరిగి మేజర్ న్యూస్:** రైతన్నలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన సమయంలో దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. కొనుగోళ్లలో తూకాల్లో మోసానికి

మిగతా 2లో

## అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలి



**జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 326 అర్జీలను జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో రైతు సాధికార సంస్థ, ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పరిశీలిం చారు. కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించే ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన ఆకుకూరలు, కూరగాయలను అందరూ కొనుగోలు చేసేలా ఇక్కడ ఉత్పత్తులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. ఈరోజు కూడేరు,

మిగతా 3లో



## ప్రజల సౌకర్యార్థం మరిన్ని రవాణా సేవలు

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజలకు రవాణా శాఖ ద్వారా సేవలన్నీ సులభత రంగా అందించాలన్న ధ్యేయంతో ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంతంలో రవాణా శాఖ విభాగం ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షే మం వైద్య విద్య శాఖల మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డులో రవాణా శాఖ ఏర్పాటుచేసిన ఆన్లైన్ సేవలను మంత్రి ప్రారంభించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్, కదిరి ఎం .వి.ఐ వరప్రసాద్, ధర్మవరం ఎం.వి.ఐ రాణి, ఆర్డీవో మహేష్ ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర జనసేన నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా 3లో

## రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం, కణేకల్లు రహదార్లపైన రెండు రైల్వే వంతెనల పనులను ప్రారంభించిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. ప్రస్తుతం అవి అసంపూర్ణంగా ఉన్నాయన్నారు . రాయదుర్గం నుంచి అనంతపురం, కణేకల్లు మార్గాల్లో నిలిచిపోయిన వంతెనలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. రాయదుర్గం నుంచి బళ్లారికి నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని చదం సమీపంలోని రైల్వే గేట్ వద్ద నూతన వంతెన నిర్మాణం అవసరముందన్నారు. దీనివల్ల ఆ మార్గంలో రాకపోకలు నిరంతరాయంగా సాగడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే మరో ముఖ్యమైన రాయదుర్గం – గుమ్మఘట్ట రహదారిలో పట్టణ శివార్లలో మరో వంతెనను నిర్మించాలని కాలవ కోరారు. అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఇక్కడ తయారవుతున్న రెడీమేడ్ దుస్తులు దేశ వ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయని తెలిపారు.గార్మెంట్స్ రంగ పురోభివృద్ధికి ఎగుమతుల్లో వేగం పెరిగేలా ఈ ప్రాంతం మీదుగా వెళుతున్న యశ్వంత్ పూర్ – టాటానగర్, మైసూరు – వారణాసి, యశ్వంతపూర్ – జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర సహాయ మంత్రి సోమన్నను కోరినట్లు ఆయన తెలిపారు.

## రెవిన్యూ అధికారులే .భూకబ్జా..

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్యాయం అప్పటి తహశీల్దార్. మహబూబ్ బాషా కు వివరించి మాకు.న్యాయం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజురు చేయామని విన్నపించిన విఆర్వో లావణ్య. ఆర్ఐ ఉదయ్ కలసి పట్టించుకోలేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధించిన రెవెన్యూ ఆధికారులు పరిశీలించి మా భూమి అప్పజేప్పి అక్రమాలకు పాల్పాడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కొరారు.

## నీలకంఠేశ్వరుడికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వెలసిన శ్రీ నీలకంటేశ్వరుడికి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయంలో నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి రుద్రభిషేకం, ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చన, పుష్పాలంకరణ, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు మంజునాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు స్వామి వారు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషాను ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా ను కలిశారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తే అక్కడ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండదని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో గ్రామస్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల కరపత్రాలను మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషాతో కలిసి విడుదల చేశారు.

## సామాజిక సేవలను చేరవేయడంలో... కుబేర్ యాదవ్ స్ఫూర్తి దాయకం

**కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో శ్రీకృష్ణుని విగ్రహానికి రూ.50,000లు విరాళం**

**కుబేర్ ను ఆదర్శంగా తీసుకొని పలువురు ఆర్థిక వితరణ చేయడానికి ముందుకొచ్చిన దాతలు**

**అఖిలభారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు**

**కుబేర్ యాదవ్ కు గ్రామస్తులు ఘన సత్కారం**

**ఆలయానికి ఆర్థిక వితరణ చేసినందుకు గ్రామ ప్రత్యేక కృతజ్ఞతలు**



శెట్టూరు, మేజర్ న్యూస్ : సమాజంలో సామాజిక సేవలను ఇతరులకు చేరవేయడంలో అనంతపురం జిల్లా యాదవ సంఘం, అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కుబేర్ యాదవ్ ఇతరులకు ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన సేవలను కళ్యాణదుర్గం పట్టణ మాజీ సర్పంచ్ తనయుడు శ్రీనివాసులు శెట్టూరు మండలం మాజీ ఎంపీపీ జి, చిత్తయ్య కొనియాడారు. సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని గోళ్ల గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ దేవాలయానికి శ్రీకృష్ణ విగ్రహానికి 50వేల రూపాయలు నగదును ఆ గ్రామ పెద్దలకు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి స్థలం ఇస్తామని చెప్పి పెద్ద మనసుతో పెద్ద పాపన్న ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆయనను అభినందించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ మాట్లాడుతూ మంచి సంకల్పంతో నేను శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి స్వచ్ఛందంగా 50 వేల రూపాయలు ఆర్థిక వితరణ చేస్తానని హామీ ఇచ్చానని చెప్పారన్నారు. ఆయన సంకల్పంను తాము ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఆయన అడుగుజాడల్లో తాము నడుస్తామని, ఆ సంకల్పం తమకు కల్పించాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు.సమాజంలో కోట్లలో డబ్బున్న వారు ఎంతోమంది ఉన్నారని, సామాజిక సేవా కార్యక్రమాలకు సహాయం ఆర్థిక విరాళం అందించడానికి పెద్ద మనసు కొందరికే సాధ్యం కలదు అన్నారు.అలాంటి కోవకు చెందినవారు పెద్ద మనసు ఉన్న మహారాజు కుబేర యాదవ అన్నారు. ఆయన శక్తిసామర్థం మేరకు కృష్ణ దేవాలయ విగ్రహం ఏర్పాటుకుఆర్థిక విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెట్టూరు మాజీ ఎంపీపీ చిత్తప్ప మాట్లాడుతూ మనమందరం కలిసికట్టుగా ఐక్యతతో ముందుకు పయనిస్తే ఎలాంటి ఆలయం నైనా నిర్మించడానికి సాధ్యమవుతుందన్నారు. గోళ్ళలో నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయం కు పలువురు వితరణ దాతలు ఆర్థిక సహాయంతోనే సుందరమైన శ్రీకృష్ణ ఆలయం నిర్మాణం సాధ్యమైందని ఉదాహరించారు. కుబేర్ సేవలను ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో ఈ ఆలయానికి రూ.25,000లు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కుబేర్ యాదవ్ మాట్లాడుతూ నాకు సేవారంగంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని,సురేంద్రబాబు, రఘువీరారెడ్డి, ఆదర్శంగా స్ఫూర్తి దాయకంగా తీసుకొని వారి అడుగు జాడల్లో తాను పయనిస్తున్నానని స్పష్టం చేశారు. అదేవిధంగా కళ్యాణ్ దుర్గం మండలంలోని మళ్ళిపల్లి గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహానికి కూడా ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసు, శ్రీనివాసులు, గోళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్, శెట్టూరు మాజీ ఎంపీపీ చిత్తప్ప, గోళ్ళ గ్రామస్తులు ఆలయ నిర్మాణ స్థలదాత పెద్ద పాపన్న యాదవ్, తిప్పేస్వామి, దేవరాజు యాదవ్, నాగరాజ్ యాదవ్, పాపన్న యాదవ్, పలువురు యాదవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో రైతులకు మోసం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒడిగడ్డి రైతులను దోచుకుంటున్నారు. పరిగి మండలంలో ఇలాం టి ఘటనే వెలుగులోకి వచ్చింది. శ్రీ రంగరాజు పల్లి కమిషన్ ఏజెంట్ ఎస్ గోపాల్ ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తూ అతను వ్యాపారం కొనసాగిస్తున్నారు ఈనెల 22వ తేదీన పరిగి మండలంలోని ఎస్ రాజీవ్ రెడ్డి అనే రైతు దగ్గర దాన్యం కొంటూ ఒక బస్తా తూకం 52 కేజీలు మరొక బస్తా దూకము 55 కేజీలు మరొ క బస్తా తోకము 53 కేజీలు ఇలా తప్పుడు తూకాలతో పద్ధతులను రాస్తూ ఉండగా అను మానం వచ్చిన రైతు అతడు తూకమును మరొకసారి వేయవలసిందిగా కోరాడు కానీ అందుకు దళారీ అయినటువంటి గోపాల్ అంగీకరించలేదు ఇదే అనుమానంతో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ శివశంకర్ నేడు సాయంత్రం అక్కడికి చేరుకొని స్కేల్లో ఉన్నటువంటి తేడాలను గమనించి ప్రతి దూకంలో 6 కేజీలు అదనంగా స్వీకరించడం జరిగినది ఎలా స్వీకరిస్తున్నాడో ఏ రకంగా స్వీకరిస్తున్నాడో పోలీస్ స్టేషన్లో పరిగి ఎస్ఐ రంగుడు యాదవ్ సమక్షంలో రైతుల అందరి సమక్షంలో టెక్నికల్ శాఖ టెక్నికల్ సిబ్బంది అందరి ముందు వివరించడం వారికి చూపించడం జరిగినది కావున రైతులందరూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తూకాలలో జరుగుతున్న మోసాలను 7989005014 నెంబర్కు తెలుపాలని తెలియజేశారు.

## అబాకస్, వేదిక్ మ్యాచ్ ప్రతిభ పరీక్షలో శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఈ నెల 22వ తేదీన అనంతపురం నందు నిర్వహించిన అబాకస్ మరియు వేదిక్ మ్యాచ్ ప్రతిభ పరీక్ష లో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలకు చెందిన బి నితిన్ (6వ తరగతి) అత్యుత్తమ ప్రతిభ కనపర చాడని కస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రతిభ పరీక్షకు జిల్లా నుండి 36 పాఠశాలల నుండి దాదాపు 500 మంది విద్యార్థులు హాజరయ్యారని, విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థి నితిన్ విజయం సాధించడం చాలా ఆనందదాయకం, అభినందనీయం అని పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు పేర్కొంటూ విద్యార్థిని అభినందించారు. ఈ వేద గణితం నేటిది కాదని మన పూర్వీకులు ఈ వేద గణితాన్ని ఎంతో అభివృద్ధి పరిచి వినియోగించారని, కానీ నేడు అది మరుగున పడిపోయింది. అయితే ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో ఈ వేద గణితాన్ని మళ్లీ ప్రచారంలోకి తీసుకొని వచ్చి దాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ఎందరో గణిత మేధావులకు, ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమ, శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్టుకూరు దగ్గర రోడ్డు ప్రమాదం



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం గొట్టుకూరు రోడ్డు దగ్గర, మణిపాల్ స్కూల్ ఎదురుగా అనంతపురం – బళ్లారి జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి అనంతపురం నుంచి బళ్లారికి వెళుతున్న లారీ బైక్ ని ఢీ కొట్టింది. బైక్ మీద వెళ్తున్న వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు గాయపడ్డ వ్యక్తి ఇప్పేరు గ్రామానికి చెందిన బోయ ఆదినారాయణగా గుర్తించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బోయ ఆదినారాయణ బంధువులు తెలిపారు.

## ప్రభుత్వం ప్రజల మీద మోపిన ట్రూ అప్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ప్రజలు రెండు సార్లు విద్యుత్తును వాడకుండానే ప్రభుత్వం ప్రజల మీద మోపిన రూ.9,412కోట్లు, రూ.6,029లు కోట్లు ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని, ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ఉపసంహరించుకోవాలని ఎపిఎస్పిడిసిఎల్ ఎడిఇకు సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సోమవారం మెమోరాండాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల పరిపాలనలో రెండుసార్లు పేద, మధ్యతరగతి ప్రజలు విద్యుత్తును వాడకున్నా ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రూ.9,412కోట్లు, రూ.6,029కోట్లును అక్రమంగా దుర్మార్గంగా డిసెంబర్ నెల నుండి వసూలు చేయడం జరుగుతున్నది. విద్యుత్ టారిఫ్ ఆర్డర్ ప్రకారం నెలకు 30 యూనిట్లు వాడే పేదలకు రూ.1,90పైసలు నిర్ణయించగా ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీగా అదనంగా యూనిట్ కు రూ.1,73పైసలు రెండు కలుపుకుంటే ఒక యూనిట్ కు ప్రజల నుండి ప్రతినెల రూ.3,63 పైసలు ప్రభుత్వం వసూలు చేయడం జరుగుతున్నది. దీనిని వ్యతిరేకిస్తూ ఎడిఇ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం మీద నిరసనను తెలియజేయడం జరిగినది. తర్వాత రూరల్ ఏఈ మన్నాన్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిలాన్, సత్తార్, హరిత వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు మోహన్ నాయక్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు నారాయణ, రాందాస్, భాష, షేక్షావలి, విశ్వనాథ్, రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు నివాళి**

**ఆకట్టుకున్న గణిత ప్రాజెక్టులు**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఐ శివ, జిల్లా అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ, జిల్లా విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు హాజరయ్యారు. మొదట పాఠశాల కరస్పాండెంట్, అధికారులు విద్యార్థులతో కలసి భారత గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం అందరికీ ఎంతో ఉపయోగమన్నారు. తరగతి గదులలో విద్యార్థులకు గణితం అంటే భయం పోగొట్టాలన్నారు. గణితమును విద్యార్థులు సరళంగా నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. సన్ రైజర్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ప్రతి ఒక్క అంశం గురించి, ప్రాధాన్యత దినాల ప్రాముఖ్యతను ఇలా నిర్వహించి విద్యార్థులకు తెలియజేయడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తయారు చేస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని తయారుచేసిన మ్యాథ్స్ సింబల్స్, 2డి అండ్ 3డి షేప్స్, టైప్స్ ఆఫ్ ఫ్రాక్షన్స్, స్క్వేర్ టు రూట్స్, రామానుజన్ మ్యాజిక్ స్క్వేర్, ఆల్జీబ్రా ఈక్వేషన్స్, టైప్స్ ఆఫ్ ట్రయాంగిల్స్, వివిధ మ్యాచ్ ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి, అనంతరం ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పే స్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





## అయ్యప్ప మాలధారులకు
# అన్నదాన సేవ

**ముఖ్య అతిథిగా హాజరైన ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మానవ జీవితంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అన్నదాన సేవతో తో ఉన్న తృప్తి, ఆనందం మరి ఎక్కడా దొరకదని ఉరవకొండ రూరల్ సీఐ సయ్యద్ చిన్న గౌస్ తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ఏఎస్ఐ గురికాల శివ ప్రసాద్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు సోమవారం అన్నదాన సేవ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి సీఐ చిన్న గౌస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నదాన సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ చిన్న గౌస్ ను గురు స్వాములు గోవర్ధన్, నాగరాజు, అన్నదాన ప్రతినిధి వెంకటేశులు సాదర స్వాగతం పలికారు. గురు స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పడిపూజ నిర్వహి ంచి, అన్నదాత ఏఎస్ఐ గురికాల శివప్రసాద్, సీఐ చిన్న గౌస్ కు స్వామి ఆశీర్వచనం అందించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దాత ఏఎస్ఐ గురికాల శివప్రసాద్ దగ్గరుండి అయ్యప్ప స్వాములకు భిక్షను సమకూర్చారు. తదుపరి గురు స్వాములకు పాదాభివందనం చేసి వారి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం మరింత రవాణా సేవలు

▸▸ మొదటి పేజీ తరువాయి

వాహనాల కు సంబంధించి లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఎల్ ఎల్ ఆర్, ఫిట్నెస్, పర్మిట్లు మంజూరు తదితర సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలు రవాణా శాఖ ద్వారా సేవలు పొందాలంటే హిందూపురం ,అనంతపురం, కదిరి ప్రాంతాలకు వెళ్లే వారిని ప్రస్తుతం 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించే శ్రమను తగ్గించి ప్రస్తుతం తాత్కాలికంగా రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అవసరమైన మేరకు రవాణా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో అనేక పరిపాలన నిర్మాణాత్మకమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శాశ్వత రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయుటకు ఆర్డిఓ మరియు రవాణా శాఖ అధికారి ద్వారా భూసేకరణకు సంబంధించి ప్రతిపాదన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని



దశాబ్దాల కాలంగా రవాణా శాఖ కార్యాలయం లేని కారణంగా ప్రజల సమస్యలను గుర్తించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, తాడిమర్రి ధర్మవరం పట్టణంతోపాటు రాప్తాడు నియోజకవర్గం లోని రామగిరి, సి.కే.పల్లి, కనుగానపల్లి మండల ప్రజానీకానికి కూడా ప్రమాణ శాఖ సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ ఆరు మండలాలకు సంబంధించిన ప్రజలు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. అంతేగాక చెరువులకు నీరు పటలకు సాగునీరు జలజీవన్ మిషన్ పనులు తదితర కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మరి ముఖ్యంగా పట్టణ గ్రామాలలో గుంతలు లేకుండా రహదారుల నిర్మాణం కోసం సుమారు రూ.26 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నీరు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 70 వేల కోట్ల రూపాయల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ,డీజిల్ ఆదా చేసే క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాలు కూడా ప్రభుత్వం ద్వారా వాడుకలో రానున్నాయని మంత్రి తెలిపారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కూడేరు మండల తెదేపా నాయకులు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కూడేరు మండల టిడిపి నాయకులు, కూడేరు సర్పంచ్, సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంచలమైన కథనాలతో సూర్య నేటి దినపత్రిక అందరి మన్నలు పొంది, మంచి గుర్తింపు సాధించింది అని, సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, జయప్రకాష్ గౌడ్, కూడేరు సర్పంచ్, బాట ఈశ్వరయ్య, నారాయణస్వామి, బొమ్మయ్య, అంకె బీమా, కొడిమి మనోబులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం గుత్తి రోడ్డు శ్రీ సాయి విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల యజమానులు శివశంకర్, ఆయన సతీమణి రమాదేవి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసమే అలంకరణ అని శివశంకర్ పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసీదాస్, వైస్ ప్రిన్సిపాల్ చంద్ర, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

బుక్కరాయసముద్రం మండలాలకు చెందిన రైతులు ప్రకృతి ఉత్పత్తులను ఏర్పాటు చేసి దాదాపు 7వేల రూపాయల వరకు వ్యాపారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మ నాయక్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్డిఎం నర్సింగ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎల్డిఓ లలితా బాయి, డిటిసి వీర్రాజు, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం ధర్నా



కనేకల్లు, మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థలం లేని నిరుపేదలందరికీ స్థలం కేటాయించాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిపిఐ పార్టీ వారు పట్టణ కార్యకర్తలు బషీర్ అన్నమయ్య వారి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు పట్టణంలో వాసులకు రెండు సెంట్లు అలాగే పల్లెల వాసులకు అయితే మూడు సెంట్లు ఇస్తామని తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. నిరుపేదలకు తక్షణమే స్థలాలు మంజూరు చేయాలని తహసిల్దార్ ఫణి కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బషీర్, అనిమేషు, సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామికి పూజలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో అష్టమి పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో ఉదయం కాలభైరవ స్వామి కి శ్రీ కాలభైరవాష్టకం సందర్భంగా స్వామివారికి గంగపూజ పంచామృత అభిషేకం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు వేణు స్వామి తెలిపారు. ప్రాంగణమంతా పూలతో అలంకరించిన విధానం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాలభైరవ దేవాలయ కమిటీ సభ్యులు ఆనంద్ రెడ్డి, నవీన్ రెడ్డి, దేవాలయంలో పాల్గొని పూజలు ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు వేణు స్వామి, విజ్జి స్వామి పాల్గొన్నారు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం... ప్రమాదాలు జరిగితే తప్ప స్పందించరా ?



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని ముల్లా వీధి నందు విద్యుత్ స్తంభంలోకి చెట్టు కొమ్మలు దూరి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ విద్యుత్ స్తంభం కులితే పెద్ద ప్రమాదమే వాటిల్లుతుందని స్థానికులు తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రమాదాలు జరిగేంత వరకు విద్యుత్ అధికారులు స్పందించరని విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడవల్సిన బాద్యత ఎంతైనా ఉందని స్థానికులు తెలిపారు.

## వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు



**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 02 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 09 మందిని అరెస్టు చేసి రూ. 1,24,200/- నగదు సీజ్ చేశారు. మట్కాకు సంబంధించి 2 కేసులు నమోదు చేసి ఇద్దర్ని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 13,400/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 5,819 కేసులు నమోదు చేశారు. రూ. 15,15,280/- లు ఫైన్స్ వేశారు.బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 374 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 95 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు.

## శ్రీ మహాగణపతి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మండల పూజోత్సవం

### బ్రహ్మశ్రీ శ్రీ రంగం సరున్మోహన్ తంత్రి వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో 25వ తేదీ బుధవారం కేరళ పండితులు సరున్మోహన్ తంత్రి వారి ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి ధ్వజస్తంభ ప్రతిష్టా మండల పూజోత్సవం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. పూజా కార్యక్రమాలు బుధవారం ఉదయం శ్రీగణపతి హోమం, విశేష కలశపూజ, గణపతి "బ్రహ్మకలశాభిషేకం" (నవ కలశాభిషేకం పంచగావ్యాభిషేకం, అష్టాభిషేకం) విశేష అలంకారపూజ, తదనంతరం విద్యా రాజగోపాల మంత్రార్చన (పరీక్ష సన్నద్ధలకు విద్యార్థుల విశేష పూజ) బుధవారం సాయంకాలం 5 గంటలకు మహా పుష్పాభిషేకం 6 గంటలకు విశేష లక్షద్వీపార్చన (దేవాలయ ప్రాణాంగమంతా దీపాలతో అలంకారం) విశేష అలంకార దీపారాధన, మహా మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామి కృపకు పాత్ర కాగలరని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## 'సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహాశీల్దార్



**నల్లచెరువు, మేజర్న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం తహ శీల్దార్ రవికుమార్ ఆవిష్కరించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక కృషి చేయడంతో పాటు పాఠకులకు ప్రతి సంవత్సరం క్యాలెండర్‌ను ముద్రించి అందించడం అభినందనీయమని కొనియాడారు. నిత్యం నూతన ఒరవడితో ప్రజలకు ముంగిటకు వెళ్తోందని, రానున్న మరింతగా ప్రజలకు చేరువ కావాలని తహశీల్దార్ ఆకాంక్షించారు. ఈ సందర్బంగానే సూర్య యాజమాన్యానికి, పాత్రికేయకులకు తహశీల్దార్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ నాయక్, ఆర్ లక్ష్మిదేవి, ఇతర రెవెన్యూ అధికారులు, నల్లచెరువు సూర్య పాత్రికేయుడు విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## క్రీడలతో మానసికోల్లాసం

▸▸ మొదటి పేజీ తరువాయి

సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత అనంతరం ఎస్పీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే... గౌరవ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. హొదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడుతుంది. సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుడ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం. ఈ స్పోర్ట్ అండ్ గేమ్స్ వల్ల ఇవి మెరుగుపడుతాయి. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ...800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వెంకటేష్, రవిబాబు, రామకృష్ణుడు, ఎస్బి సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, సి.ఐలు రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్, శ్రీ హర్ష, రామసుబ్బయ్య, మస్తాన్, నీలకంఠ, యువరాజు, ఇస్మాయిల్, హరినాథ్, వెంకటేష్ నాయక్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మినారాయణ, సరోజ, ఆనంద్, నాగరాజు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, పాల్గొన్నారు.

## పర్సంటేజ్ బా.. జీ పేటెంట్..

**రూ.లక్ష కొట్టు ట్రాన్స్ఫర్ పట్టు.. ఇది అతని విధానం...**

**ప్రతి బిల్లుకి కమీషన్.. అవినీతి అక్రమాలపై గతంలోనే ఆరోపణలు...**

**తిరుపతి కేంద్ర కార్యాలయ అధికారుల విచారణతో కాళ్లబేరానికి దిగిన వైనం...**

**నేడు అర్ధ కోటీశ్వరుడిగా చలామణి...**

### విద్యుత్ శాఖ ఎస్ఏఓ గుట్టురట్టుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గప్‌చుప్




**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ఇటీవల కొందరు అధికారుల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమయ్యాయి. తాజాగా ఇదే కోవలోనే అనంతపురం విద్యుత్ శాఖ ఏఎస్ఓ గా పనిచేస్తున్న అధికారి అవినీతి గుట్టురట్టుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గప్‌చుప్ గా ఉండడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది. అసలు విషయానికొస్తే... ప్రస్తుతం అనంతపురం గణాంకాల అధికారి ఏవో ఎక్స్పెండిచర్ అనంతపురం సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు ప్రతి బిల్లుకు 15 శాతం కమిషన్ తీసుకునేవాడని పర్సంటేజ్ లేనిదే ఫైలు ముందుకు కదిలేది కాదు. ముద్దుగా పర్సంటేజ్ కి బా..జీ పేటెంట్ అని పిలిచేవారు. ఆయనపై అప్పట్లోనే వెల్లువెత్తిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో తిరుపతి కేంద్ర కార్యాలయం వారు విచారణకు సైతం ఆదేశించారు. ఆ సందర్భంలో విచారణ అధికారుల కాళ్లు చేతులు పట్టుకుని ఏదో విధంగా బయటపడ్డాడు. అయినప్పటికీ ఇతని తీరులో మార్పు రాలేదని విద్యుత్ శాఖ అధికారులు బాహాటంగానే చెబుతున్నారు. ఎంతలా అవినీతి అక్రమాలు ఉన్నాయంటే.. బెంగళూరులో రూ నాలుగు కోట్లు విలువచేసే ఇల్లు, అనంతపురం అర్బన్ లో రూ రెండు కోట్లు విలువచేసే మరో ఇల్లు ఉన్నాయి. అంతేకాదు సుమ.. లెక్కకు మించి స్థలాలు ఇతను ఎగబెట్టాడని కార్యాలయ వర్గాలే బాహాటంగా చెబుతుంటాయి. విద్యుత్ శాఖలో ఓ సాధారణ ఉద్యోగిగా ప్రస్తావన మొదలుపెట్టిన ఈ ఏఎస్ఓ ఇప్పుడు అర్ధ కోటీశ్వరుడిగా చలామణి అవుతున్నాడు అంటే ఎక్కడిది ఆ డబ్బు..? ఏమిటి ఆ కిటుకు..? అసలు ఆ ఉద్యోగి వ్యవహారం పై పూర్తి విచారణ చేస్తే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం విద్యుత్ శాఖ వర్గాలు అంటున్నాయి. ఇలా అవినీతి అక్రమాలకు పాల్పడిన ఇతనిలో ఉన్న ఇంకో ( ఓ ఉద్యోగి మృతికి కారణమైన) కోణం.. మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

### శ్రీ సద్గురు నారాయణార్యారూఢ స్వాములవారి

## 51వ ఆరాధన, రథోత్సవం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూడ స్వామి వారి 51వ ఆరాధన ఉత్సవాలు ఈ నెల 25వ తేదీన బుధవారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు స్వస్తిశ్రీ శాలివాహన శకం 1946 శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర బహుళ దశమి బుధవారం ఉదయం 9గంటలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి తీర్థప్రసాదాలు జరుగునని పై పూజా కార్యక్రమంలు మార్తాడు మఠాధ్యక్షుడు శ్రీ జ్ఞానమూర్తి స్వామి చే నిర్వహించబడునని మరియు సాయంత్రం 6 గంటలకు రథోత్సవం ఊరేగింపు జరుగుతాయని వచ్చిన భక్తులకు అన్నదానం మరియు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. బుధవారం మూడు గంటలకు కీర్తిశేషులు భీమిరెడ్డి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులచే గంగపూజ నిర్వహించబడునని, రాత్రికి భజన పోటీ కార్యక్రమాలు ఉంటాయని ఈ భజన పోటీ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని మొదటి బహుమతి రూ.5000లు రెండో బహుమతి రూ.4000లు మూడో బహుమతి రూ.3000లు నాలుగో బహుమతి రూ.2000లు, ఐదవబహుమతి రూ.1000లు ఇవ్వడం జరుగుతుందని ఈ బహుమతుల దాతలు జెడ్పిటిసి మమత భర్త త్రిలోక్ రెడ్డి అని, అలాగే అన్నదాన కార్యక్రమానికి 40 వేల రూపాయలు నక్కలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అందించడం జరిగిందన్నారు. రథోత్సవ కార్యక్రమంలు, ఊరేగింపులు, మంగళ వాయిద్యాలతో, నంది కోలాటలు, చెక్కభజనలు, భజనలతో కార్యక్రమాలు నిర్వహించబడునని, కావున స్వామి వారి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో రథోత్సవంలో పాల్గొని స్వామి వారికి కృపకు పాత్ర కాగలరని నారాయణ స్వామి మఠాద్యక్షులు సూర్యనారాయణ స్వామి, శ్రీ నారాయణ స్వామి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయండి

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి తెలిపారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం పట్టణ అధ్యక్షులుగా మహేంద్ర లో నియమిస్తూ ఆదేశాలను జారీచేశారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి గుంతకల్లు నియోజకవర్గం లో పార్టీ గెలుపే లక్ష్యంగా తన వతు కృషి చేస్తానని ఆయన భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జిలను నియమించడం జరిగిందని వివిధ క్యాడర్లలో కొత్త వారికి అవకాశం కల్పించి పార్టీ అన్ని విధాలుగా బలోపేతం చేస్తున్నామన్నారు. వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ..ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గాలి మల్లికార్జున, రహమతుల్లా. గుంతకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని వేమన భవనం వద్ద ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు జయచంద్ర చౌదరి ఆధ్వ ర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ సేవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో కూడా సాయిబాబా ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితోపాటు, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, సెక్రటరీ వెంకటస్వామి , ఈసీ సభ్యులు రవీంద్రనాథ్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, రాఘవేంద్ర గుప్తా, భార్గవ కృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 108 పిటీషన్లు




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 108 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద అన్నదానం

**పుట్లూరు,మేజర్ న్యూస్** :పుట్లూరు మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. 62 వ సోమవారం కూడా దిగ్విజయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకమని వారు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమంతో పాటు ఆలయ అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు, కేసంరెడ్డి రామచంద్ర రెడ్డి,బొంత రామంజనేయరెడ్డి, బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'నేటి దిన పత్రిక సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం తహసిల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ ఆవిష్కరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సూర్య దినపత్రిక పాత్రికేయుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పత్రికలు పనిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిత్యం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం లో పత్రికలు వారధిగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తోడ్పాటును అందిస్తున్నందుకు పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పత్రికలు విలువలతో కూడిన సమాచారాన్ని అందివ్వాలని ఈ



సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో సుధాకర్, సీనియర్ సీనియర్ జర్నలిస్ట్ చక్రపాణి, రెవెన్యూ సిబ్బంది విశ్వనాథరెడ్డి, కొండన్న పాల్గొన్నారు.

# 'సూర్య' వార్తకు స్పందన

## ఎస్సీ బాలికల వసతి గృహంలో శుభ్రం చేసిన వైద్య సిబ్బంది

శింగనమల,మేజర్ న్యూస్: శింగనమల మండల కేంద్రంలోని కెజిబివి గురుకుల పాఠశాల మరియు ప్రభుత్వ వైద్యశాల మధ్యలో మూతపడి ఉన్న ఎస్సీ బాలికలు వసతి గృహంలో కుప్పలు,తెప్పలుగా పడి ఉన్న మందులు,ఇంజక్షన్లు అనే శీర్షికను నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించడం జరిగింది. ఈ వార్తకు స్పందించిన డాక్టర్ , వైద్య సిబ్బంది అవసరమైన మందులను బద్రపరుచుకుని, అనవసర మైన మందులు, సూదులను దహనం చేసినట్లు తెలియజేశారు. పాడైపోయిన ప్రభుత్వ మందులతో ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవడంతో శింగనమల ప్రజలు , కేజీబీవీ విద్యార్థులు వైద్య సిబ్బంది నేటి దినపత్రిక సూర్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# అయ్యప్ప ఆలయానికి సింహ తోరణం వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఈనెల 25న అయ్యప్ప స్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా నల్లగుట్ట పల్లి కి చెందిన చిన్నపరెడ్డి సోమవారం మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయానికి స్వామి.వారి మూల విరాట్ విగ్రహానికి పంచలోహ సింహ తోరణం అందించి బెంగళూరుకు చెందిన గురు స్వాముల సమక్షంలో అభిషేకాలు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. ముందు గా వినాయకుడికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించి, అనం తరం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి మూలవిరాట్ విగ్రహ మూర్తికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం భిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం, ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఎఎన్ఆర్ కాన్వెంట్ స్కూల్ చిన్నారులు

## - అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన రవివరుణ్ యాదవ్



**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల మండల కేంద్రంలోని ఎఎన్ఆర్ కాన్వెంట్ స్కూల్ చిన్నారులు అనంతపురం నగరం లోని విశ్వం ఎడ్యుటెక్ సంస్థ జోనల్ మేనేజర్ శివాంజనేయులు, ట్రైనర్ హెడ్ ఆంజనేయులు, ట్రైనర్ కబీర్ వారి అధ్వర్యంలో నిర్వహించిన "అబాకస్"జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు. ఎఎన్ఆర్ కాన్వెంట్ కు విద్యార్థులు స్టార్ సీనియర్స్ విజువైలైజేషన్ విభాగం నందు 5వ తరగతి విద్యార్థి భూమా రవి వరుణ్ యాదవ్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. అదేవిధంగా స్టార్ జూనియర్స్ విభాగం నందు 2వ తరగతి విద్యార్థిని బెస్త భాగ్యోదయ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ వై.అంజనేయరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల చిన్నారులు జిల్లా స్థాయిలో రాణించడం ఎంతో సంతోషకర మని తెలియజేశారు. జిల్లాలో ఇద్దరు విద్యార్థులు మొదటి స్థాయి సాధించడంతో స్కూలు యాజమాన్యం,చిన్నారుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

# సెయింట్ -ఆన్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## - అలరించిన విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్ లో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిషప్ జానీస్ గోరంట్ల, ఫాదర్ జోసెఫ్ లు బాల యేసుకి స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు, చిన్నారులు వేష , నృత్య ,నాటక రూపాలతో మరియమ్మ ప్రీతి ,జోసెఫ్ మైథిలి , దేవదూతలు సాయి ప్రసన్న ,జోష్నా, దీపిక ,వర్ణిక ,హితేశ్వని , జింగిల్ డాన్స్ ప్రజ్ఞా గ్రూప్ నింగిలోన మెరిసే నక్షత్రం అను నాట్యంతో సబిహా గ్రూప్ బృందం ఎంతో ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరి హృదయాలలో నాటుకుపోయే విధంగా వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే శాంతిని తెలిపే క్షణం అన్నారు. దివి నుండి భువికి మరియమ్మ గర్భంలో



నుండి ఉదయించిన లోక రక్షకుడు ఏసు అన్నారు. లోకాన్ని రక్షించడానికి ఈ లోకారక్షకుడు ఉదయించే గొప్ప శుభదినం, శాంతికి మారుపేరు సన్మార్గానికి మారుపేరు ప్రతి ఒక్కరిని మేల్కొల్పుతూ సంతోషపరిచే రోజు క్రిస్మస్ అని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దళితుల స్మశాన వాటికకు స్థలం చూపించండి

### - గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు మండలం భోగినేపల్లిలో ఎస్సీ ,ఎస్టీల చనిపోతే పూడ్చి పెట్టడానికి స్థలాలు లేవనీ, దళితులకు స్మశాన వాటిక స్థలాన్ని చూపించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నె రిమెట్ల ఎల్లన్న బాధితులతో కలిసి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారుపి. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి ,సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య ,ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసుగ రామాంజనేయులు, హ్యూమన్ రైట్స్ నారాయణస్వామి, పోలవీర ఈశ్వరయ్య బాధితులు నాగేంద్ర ,నర్సింలు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రెయిన్బో పాఠశాలలో ఘనంగా కుల మతాలకు అతీతంగా సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శాంటా క్లాజ్, ఏంజెల్ వేషధార ణతో విచ్చేసి పాఠశాల ఆవరణ అంతా క్రిస్మస్ పండుగ వాతావరణం నింపడం జరి గింది. ఈ కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ పండుగ కు సూచికగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ సైమన్ విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని విద్యా ర్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వైభవంగా ట్రాక్టర్స్ అండ్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పరిగి రోడ్డులో కెయస్ వుడ్ షాప్ నందు ట్రాక్టర్స్ అండ్ టింబర్స్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ నేటికి సంవత్స రం పూర్తి కావటంతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ట్రాక్టర్స్ అండ్ టింబర్స్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాపు చెట్ల సంజీవ రాయప్ప ఈ కార్యక్రమానికి విజయవాడ నుంచి హిందూపురానికి హాజరయ్యారు వైస్ ప్రెసిడెంట్ మోషిన్ ఆధ్వర్యంలో సోమవారం పరిగి మండలం బిందు నగర్ లోని ప్రశాంతి మందిరంలో వందమందికి టిఫిన్ (ఇడ్లీ వడ చట్నీ సాంబార్) అదేవిధంగా 100 దుప్పట్లు వితరణ చేశారు. అనంతరం మోత్కుపల్లి శ్రీనివాస ఐటి కాలేజ్ ప్రక్క రూప శ్రీ వృద్ధుల ఆశ్రమంలో 35 మందికి టిఫిన్లు అందించారు. అదేవిధంగా 35 దుప్పట్లు వృద్ధులకు పంపిణీ చేశారు అనంతరం యూనియన్ కార్యాలయంలో ట్రాక్టర్స్ అండ్ టింబర్స్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ 3000మంది సభ్యుల మధ్యలో కేక్ కట్ చేసి అందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునీర్ రాజా షబ్బీర్ శిన వెంకటరామి రెడ్డి హనుమప్ప ఆనంద కలిం ఫక్రుద్దీన్ నామద్ నరసింహ సలీం మునవర్ పాల్గొన్నారు.

## 'నేటి దినపత్రిక సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న సమక్షంలో హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు, డీఎస్పీ మహేష్, టూ టౌన్ సిఐ, కరీం భాష, చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ఆంజనేయులు, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య టౌన్ రిపోర్టర్ నాగరాజు, జిల్లా ఎస్పీకి పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# గిరిజన తండాను సాగు పట్టాగా ఇచ్చిన అధికారులు

### - తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని తండావాసుల ఆందోళన

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కావాల్సిన వారి కోసం కొండలను, గుట్టలను సాగు పట్టాలుగా ఇస్తున్న అధికారులు మరో అడుగు ముందుకు వేసి ఓ గిరిజన గ్రామాన్ని సాగు పట్టాగా మార్చి అవసరమైన వారి కోసం దారా దత్తం చేశారు. గత 40 సంవత్సరాల కాలం నుంచి నివాసముంటున్న గృహాలకు సంబంధించిన స్థలాన్ని రెండు నెలల క్రితం బుక్కపట్నం రెవెన్యూ అధికారులు సాగుపట్టాగా ఆ పంచాయతీకి సంబంధం లేని వ్యక్తికి అప్పగించారు. బుక్కపట్నం మండలంలోని నారసింపల్లి తాండ వాసులకు 40 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 1030-2 లో లేఅవుట్ వేసి దాదాపు 100 వసతి గృహాలను నిర్మించి ఇచ్చింది. అప్పటినుంచి ఓ కాలనీగా ఏర్పడిన ప్రాంతంలో వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. రెండు నెలల క్రితం బుక్కపట్నం రెవెన్యూ అధికారులు ముందు వెనక ఆలోచించకుండా ఈ ప్రాంతాన్ని మండలంలోని కొత్తకోట గ్రామానికి చెందిన నగరి రాజేష్ అనే వ్యక్తికి బదిలీ చేశారు. అధికారులు అనుకున్నది తడవుగా పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు 1బి నెంబర్ సైతం ఇచ్చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం 2478 పై మంజూరు చేశారు. ఈ విషయం తెలిసి కాలనీవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతూ ఈ విషయాన్ని బుక్కపట్నం తహసిల్దార్ దృష్టికి తీసుకు



వెళ్లగా ఆయన స్పందించకపోవడంతో సోమవారం తాండవాసులు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బుక్కపట్నం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, 40 సంవత్సరాల నుంచి గృహాలు నిర్మించుకుని జీవిస్తున్న తమ కాలనీని సాగుభూమిగా మార్చి పట్టా మంజూరు చేయడంపై ఆందోళనకు దిగారు. ఈ విషయంపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు వినతిపత్రం అందజేశారు. తమ కాలనీని సాగు భూమిగా మార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు.

# ఎస్కే యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికైన బ్లూ మూన్ డిగ్రీ విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన విద్యాసంస్థల అధినేత ఎం. శివశంకర్

కదిరి, మేజర్ న్యూస్: శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు కదిరి బ్లూ మూన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాయి ప్రణీత్, వెంకట సాయి ఎంపికయ్యారు. యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పోటీలలో ఇరువురు విద్యా ర్థులు రాణించారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థి సాయి ప్రణీత్ రెండు శతకాల తో పాటు బౌలింగ్ లో మెరుగైన ప్రతిభ కనబరిచారు. డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థి వెంకట సాయి రెండు అర్ధ సెంచరీ లతో పాటు బౌలింగ్ లో రాణించాడు. ఇరువురి విద్యార్థుల ప్రతిభను నిర్వాహకులు గుర్తించి ఎస్కే యూనివర్సిటీ క్రికెట్ టోర్నీకి ఎంపిక చేశారు. ఎంపికైన ఇరువురు విద్యార్థులు వచ్చే ఏడాది జనవరిలో చెన్నైలో జరుగు అంతర్ యూనివర్సిటీల పోటీలలో ఎస్కే యూనివర్సి టీ తరపున జట్టులో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థు లను విద్యా సంస్థల అధినేత ఎం.శివశంకర్ అభినందించారు. చెన్నైలో జరిగే క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు చైర్మన్ శివ శంకర్ సూచించారు.

**క్రీడాకారులను అభినందించిన చైర్మన్ ఎం శివశంకర్..**

యూనివర్సిటీ అనుబంధ కళాశాల పోటీలలో వరుస విజయాలతో



రాణించి ఫైనల్ లో రన్నర్ గా నిలిచిన బ్లూ మూన్ డిగ్రీ కళాశాల జట్టు క్రీడాకారులను విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ గారు అభినందించారు. గెలుపోటములు సమానంగా స్వీకరించి పట్టుదల తో ముందుకు వెళ్లాలన్నారు. క్రీడా పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు. అంతకు ముందు ట్రోఫీని విద్యార్థులు చైర్మన్ శివ శంకర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ,ఫిజికల్ డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి అధ్యాపకులు చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధన పాఠశాలలో గణిత దినోత్సవం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణంలోని సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులందరూ ఉల్లాసంగా పాల్గొన్నారు. అంతేకా కుండా గణితానికి సంబంధించిన నమూనాలను విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ గణితం మనిషి జీవన గమనాన్ని నిర్దేశించే ఒక ముఖ్య భాగం. నేటి ఈ ఆధునిక జీవితంలో రోజువారీ కార్యక్రమాల్లో గణితం ప్రాధాన్యతను సంతరించుకుం దన్నారు. అలాగే విద్యార్థులలో ఆసక్తిని, సృజనాత్మకతను వెలికి తీయడమే కాకుండా ఆలోచన శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్ గౌస్ పీర్, ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష, షాహిదా, ఖుదా బకాష్, సుభాహన్, సిరాజ్, భాస్కర్, ఫయాజ్, శైలజ, షాహిన, జోష్న , ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో వినతి



హిందూపురం మేజర్ న్యూస్ :- ఎస్సీ ఎస్టీల వర్గాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ టీఎస్ చేతనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గంగాధరప్ప, మడకశిర ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు రామచం ద్రప్పలు కలిసి ఎస్సీ ఎస్టీల సమస్యలపై వినతిని సమర్పిం చారు. మేజర్ గ్రామపంచాయతీ లో అంబేద్కర్ భవనాలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ ఎస్టీలకు ఇంటి స్థల పట్టాలు, స్మశాన వాటిక స్థలాలు కేటా యిస్తూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వినతిలో పేర్కొన్నారు. ఇదేవిధంగా గొల్లాపురం పారిశ్రామిక వాడలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# 'సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక 'సూర్య' 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సోమవారం పట్టణంలోని వారి స్వగృహం నందు ఆఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రచురిస్తూ ప్రజలకు తెలియపరుస్తూ మరింతగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే కొనియాడారు. అలాగే విలువలతో కూడిన జర్నలిజానికి ప్రతీకగా నిలవాలనికోరారు. ఈ సందర్భంగానే నేటి దినపత్రిక యాజమాన్యానికి, అనంతపురం ఉమ్మడి బ్రాంచ్ మేనేజర్ లక్ష్మినారాయణ, శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఫారుక్, పాత్రికేయ సిబ్బందికి, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్,టీడీపీ నాయకులు శంకర్‌నాయుడు, సూర్య పాత్రికేయులు గంగులప్ప, శివశంకర్, జయప్రకాశ్, ప్రభాకర్, విజయ్‌రెడ్డి, మాధవ తదితరులు పాల్గొన్నారు. వారిలో ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పిజిఆర్‌ఎస్, గ్రామ సభలలో వచ్చిన వినతులను అప్లోడ్ చేయాలి

## – కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: పిజిఆర్‌ఎస్, గ్రామ సభలలో ప్రజల నుంచి వచ్చిన వినతులను అప్లోడ్ చేయాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పలు భూ సమస్యలపై అత్యధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పెనుగొండ డివిజన్ లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత రెవిన్యూ సిబ్బందిపై ఉన్నదన్నారు. వినతులకు పరిష్కారం పంపే ముందు పిటిషనర్ తో మాట్లాడాలని,ఆర్థికపరమైన- కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలన్నారు. పని జరిగిన తర్వాతనే అర్జీని డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా,సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్జీ డిస్పోజ్ అయ్యేవరకూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తప్పుడు సమాధానాలు ఇవ్వకుండా తనిఖీ చెయడం, తప్పుడు ఎండార్స్మెంట్ వేస్తే రీ ఓపెన్ చేసి తిరిగి ఆ శాఖకు పంపడం,అర్జీదారు సంతృప్తి చెందేలా సమాధానాలు ఇవ్వడం లో సహకరించడం, సలహాలు ఇవ్వడం వంటి విధులు నిర్వహించాలన్నారు.

అర్జీలను అందజేయడానికి వచ్చే వారి కోసం సోమవారం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయాలని, అర్జీదారులను గౌరవించాలని, వారికీ తాగునీరు, కుర్చీలు , షెల్టర్ వంటివి సమకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేసించి యున్నారని, వారి ఆదేశాల మేరకు అర్జీదారుల కోసం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే, అన్ని మున్సిపాలిటీలలో రైతుబజార్లు ఏర్పాటు చేయుట, లోకాయుక్త కేసులు, ఎస్సీ ,ఎస్టీ , మహిళా కమిషన్ నుంచే వినతలు, సంబంది పలు అంశాలపై సమీక్షించారు.

అంతకు ముందు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ రీ ఓపెన్ కేసుల విషయంలో రీ ఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటికీ కూడా సంతృప్తి చెందని సమాధానాలు ఇస్తున్నారని, అధికారులు ఈ విషయంలో జాగ్రత్త గా వ్యవహరించాలని ఆదేశించారు.



# 'సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్

**కదిరి, మేజర్‌న్యూస్ :** నేటి దినపత్రిక 'సూర్య' 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను బ్లూమూన్ ఇంటర్నేషన్ విద్యా సంస్థల అధినేత, జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగానే చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రచురితస్తూ.. నిత్యం నూతన ఒరవడితో ముందుకు సాగుతోందని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాయడంతో జరుగుతోందని, రానున్న రోజులలో సూర్య దినపత్రిక మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజా మన్ననలు సూర్య దినపత్రిక యాజమాన్యానికి ఉంటాయని తెలిపారు. సూర్య దినపత్రిక కాల్యెండర్‌ను ముద్రించిన యాజమాన్యానికి, ఉమ్మడి అనంతపురం జిల్లా బ్రాంచ్ మేనేజర్ లక్ష్మినారాయణ, శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఫారుక్‌లకు అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠకుల కోసం సూర్య యాజమాన్యం క్యాలెండర్‌ను ముద్రించడం హర్షనీయమని కొనియాడారు. ఈ సందర్భంగానే సూర్యపత్రిక పాత్రికేయ బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఫారుక్,పాత్రికేయులు గంగులప్ప, శివశంకర్, జయప్రకాశ్, ప్రభాకర్, విజయ్‌రెడ్డి, మాధవ పాల్గొన్నారు.

# వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు..

## – రైతులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత – సబ్సిడీతో పంట కోత యంత్రాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత..



**రామగిరి మేజర్ న్యూస్:** వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చుని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన రైతు శివశంకర్ కి సబ్సిడీతో పంట కోత యంత్రాన్ని ఆమె అందించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రైతు దరఖాస్తు చేసుకోగా.. సబ్సిడీతో మంజూరు చేసింది. యంత్రం విలువ 5 లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇవ్వగా... మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించారు. యంత్రాన్ని అం దుకున్న రైతు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయం లో కూలీల కొరత తీవ్రంగా ఉందని.. దీని వలన రైతులపై అదనపు భారం పడుతోంద న్నారు. కొన్ని సార్లు సకాలంలో పనులు కూడా జరగడం లేదన్నారు. అందుకే యంత్రాల ద్వారా ఇలా పంట కోతలు చేస్తే సమయం ఆదా అవుతుందని, పని సులువు అవుతుందన్నారు. అందుకే ముఖ్య మంత్రి చంద్రబాబు యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇలా పథకాలు రైతులు కోల్పోయారని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు.



అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్‌బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్‌బిఎస్‌ఐ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 50పిటీషన్లు – ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయాలని ఎస్పీ వి రత్న ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమా న్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 50పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్

### బ్యాడి మిరప రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

**పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేయాలి**

**విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో బ్యాడి మిరపరైతులకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ప్రకటించాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా రీ సర్వే డిటి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయమాట్లాడుతూ బ్యాడిగి మిరప పంట సాగుచేసిన రైతులు చాలా నష్టపోయారని ఆ రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, అలాగే వివిధరకాల పంటలు సాగుచేసిన మండలరైతులు నష్టపోయారని రైతులకు నష్టపరిహారంతో పాటు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని బ్యాంకులలో ఐదులక్షల రూపాయల వరకు ఎటువంటి సూరుటీ లేకుండ రుణాలు ఇవ్వాలని, ఇల్లు లేని వారికి నివాస స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని కొత్తగ దరఖాస్తు చేసుకున్న వికలాంగులతో పాటు వృద్ధులు వితంతువులకు అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని మండల వ్యాప్తంగా వికలాంగుల కాలనీలో ఏర్పాటు చేయాలని వికలాంగుల కుటుంబాల ఇండ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని వివిధ సమస్యల ను వెంటనే పరిష్కరించాలని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు చోళసంద్రం శ్రీరాములు, మహిళ కమిటీ లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు వెంకటేశు లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కార్యదర్శి పొట్టి చెరువు వెంకటరాముడు, ఎంఎస్పి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై

# ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది

**మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**23వ డివిజన్లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం**

**మేము ఇళ్ల పట్టాలు ఇస్తే.. వైసీపీ వారు రద్దు చేశారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన 23వ డివిజన్ లో పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి ఫెర్రర్ నగర్ లో కార్పొరేటర్ హరిత, టిడిపి నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా అక్కడున్న పలు హౌసింగ్ సమస్యలను ఎక్కువగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యను కూడా ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే ఎమ్మెల్యే పరిష్కారం చూపించారు. మరి కొన్నింటికి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. పింఛన్ల పంపిణీ పై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు వచ్చి పింఛన్లు ఇస్తున్నారని చాలామంది ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని వీటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు కూడా రద్దు చేశారని.. వైసిపి హయాంలో ఇస్తామన్న ఇళ్లు లేవు, ఇళ్ల పట్టాలు లేవని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలిస్తామని ఇల్లు కూడా నిర్మించే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం రూరల్ పంచాయతీ సర్పంచ్ ఉదయ్,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ద రాయల్, వడ్డే వెంకటేష్, ఈడిగ నాగభూషణం, టైలర్ సీనా, ఇమ్రాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానం

**నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే పంచాయతీరాజ్ ఛాంబర్ వల్లనే**

**ఇందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాజేంద్రప్రసాద్ కు కృతజ్ఞతలు**

**రోజు సర్పంచుల హక్కుల కోసం పోరాడాను..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**భవిష్యత్ లో సర్పంచుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్న ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే దగ్గుపాటి గొప్ప మనసున్న వ్యక్తి.. బాబు రాజేంద్రప్రసాద్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానించింది. అనంతపురం జడ్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే... కచ్చితంగా పంచాయతీరాజ్ ఛాంబర్ వలనేనని అన్నారు. ఆ రోజు ఎంపీపీగా ఎమ్మెల్యే పరిటాల సునీత అవకాశం కల్పించారని.. ఆ తర్వాత పంచాయతీరాజ్ ఛాంబర్ లోకి రాజేంద్రప్రసాద్ తీసుకోవడం వలన తనకు అవకాశాలు వచ్చాయన్నారు. గతంలో సర్పంచుల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు. అప్పట్లోనే నారా లోకేష్ దృష్టిలో ఉన్నానని.. ఆరోజే నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించేందుకు బీజం పడిందన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్ లో సర్పంచుల సంఘాన్ని నేను ఎప్పటికీ మరువలేనన్నారు. భవిష్యత్తులో సర్పంచుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎప్పటికప్పుడు మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు నా వంతుగా పనిచేస్తానని అన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడవద్దని మీలో ఒక సభ్యుడు గానే భావించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక మంచి మనసున్న వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. ఆయన ఎమ్మెల్యే అయ్యారంటే పంచాయతీరాజ్ ఛాంబర్ గర్విస్తోందని... మాలో ఒకరు ఈ స్థాయికి వెళ్ళినందుకు తమకు సంతోషంగా ఉందన్నారు. దగ్గుపాటికి సన్మానం చేయడం అంటే మాలో మాకు సన్మానం చేసినట్టుగానే ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, పంచాయతీరాజ్ రాష్ట్ర ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేగల కృష్ణమూర్తి, ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, పంచాయతీరాజ్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ధనుంజయ యాదవ్, పంచాయతీరాజ్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాలరావు, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూషణ్, వెంగమ నాయుడు, పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రతాప్ నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ మెంబర్లు, సర్పంచ్ సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐ రాజును సన్మానించిన విహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో సిఐ రాజుని ఘనంగా సన్మానించిన వీహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ గతంలో కూడేరు మండల పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన రాజు ఎంతో హుందాతనంగా ఎంతో ఓర్పుచేర్పులతో పని చేశారని పేకాట జూదం మటక ఇలాంటివన్నీ అరికట్టడంలో తనదైన ముద్ర వేసుకున్నాడని యువత పెడదారిన పట్టకుండ వారందరినీ కూడ మంచి మార్గములో శాంతిభద్రతలకు ఎక్కడ విఘాతం కలగ కుండ నడిపించడం ప్రజలు స్వేచ్ఛగా జీవించే విధంగ చర్యలు చేపట్టడం జరిగిందని ఆ విధంగ పనులను చేయడంతోనే మండల ప్రజల్లో అభిమానం సంపాదించుకోవడం జరిగిందని అటువంటి ఎస్సై రాజు గారు ప్రమోషన్తో ఇదే కుడేరు మండలానికి సిఐగా రావడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు చోళసంద్రం శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకట రాముడు, కార్యదర్శి పొట్టి చెరువు, వెంకట రాముడు, మహిళ కమిటీ లక్ష్మీదేవి తదితరులు పాల్గొని సీఐ రాజుని ఘనంగా సన్మానించారు.

### పెళ్లి రిసెప్షన్‌కు హాజరైన

## మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన శివానంద కుమారుడు బి మధు పెళ్లి రిసెప్షన్కు సోమవారం ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపి వీరన్న, కన్వీనర్ బైరెడ్డి, రామచంద్రారెడ్డి, వడ్డే గంగాధర, చోళసముద్రం గంగాధర, లాలప్ప, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఈడిగ ప్రభాకర్, శంకర్ నాయక్, బోయ గంగాధర్, బోయ వెంకటేష్, నిజాం చందు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఫైనల్‌లో నార్పల జట్టు ఘన విజయం



**నార్పల,మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లలో వరుసగా నాలుగు మ్యాచ్ లను నార్పల జట్టు కైవసం చేసుకుంది. ధర్మవరంలో జరిగిన ఆర్డిటి క్రికెట్ ఫైనల్ లో నార్పల జట్టు ధర్మవరం జట్టుపై ఘన విజయంపొంది కప్ ను సాధించింది. నార్పల జట్టు ఆడిన మొత్తం నాలుగు మ్యాచ్ లలో విజయం సాధించడం గమనార్హం. ఈనెల 20న సూపర్ లీగ్ ఫస్ట్ మ్యాచ్ తపోవనం తలపడగా నార్పల జట్టు విజయం సాధించింది. 21న ధర్మవరం జట్టుతో తలపడగా నార్పల జట్టునే విజయం సాధించింది. 22న రాప్తాడు జట్టుతో తలపడగా నార్పల జట్టునే విజయం సాధించింది. 23న ఫైనల్ మ్యాచ్ లో ధర్మవరం జట్టుతో తలపడి నార్పల జట్టునే దిగ్విజయంగా విజయం సాధించింది. నార్పల ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 4 మ్యాచ్ లలోను నాలుగు మ్యాచ్‌లు గెలిచి ఆర్డీటీ సంస్థకు పేరు తేవడంతో పాటు నార్పల మండలంనకు మంచిపేరు వచ్చింది.కోచ్ గా మహేశ్వర్ సారధ్యం వహించగా,కెప్టెన్ గా చిరంజీవి నాయకత్వం వహించగా సభ్యులుగా సంజయ్ ,వర్మ, వెంకటేశ్వర రెడ్డి, స్వాతి, విక్రమ్, హర్ష,రియాజ్ ,మహేం ద్ర సాయి,ఫజుల్ కౌశిక్, పవన్ కుమార్, విక్రమ్,తేజశ్రీ మంచి ప్రతిభ కనపరిచి జట్టు విజయానికి సహకరించారు.కోచర్ మహేశ్వర్ ఆధ్వర్యంలో, కెప్టెన్ చిరంజీవి సారథ్యంలో క్రికెట్ కప్ ను నార్పల జట్టు సాధించింది.

### డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులకు

# ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలి

**– యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి – ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్**

**హిందూపురం మేజర్ న్యూస్:** డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం పట్టణం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జి.వెంకటేష్ కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు విడతలుగా డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక విడత మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు విడతలు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు. దానిలో ఒక విడత ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు విడతలకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో యువగళం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో



నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని పేర్కొన్నారు . ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదేవిధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. నారా లోకేష్ మా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాశాఖ మంత్రి మాటను గాలికి వదిలేసి విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని మండిపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, మంజునాథ్, దర్శన్, గోవిందు, తిప్పేష్ పాల్గొన్నారు.

# రైతుల పోరాటంపై అణిచివేతను ఆపాలి..

**– రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతు మార్కెట్ ప్రైవేటీకరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం అనంతపురం టవర్ క్లాక్ దగ్గర రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో ప్రైవేటీకరణ జీవోలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో (సిపిఐ )రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, (సిపిఎం) రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ,రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ప్రాణాలను కాపాడాలని, మూడు నల్ల చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మోడీ, దాన్ని అమలు చేయకుండా దొడ్డిదారిన జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని ఢిల్లీ సరిహద్దుల్లో వారి పోరాటాన్ని అణిచివేస్తే సహించబోమని పోరాటం ఉదృతంగా చేస్తామని హెచ్చరించారు. అన్నం పెట్టే రైతన్నలపై కళ్లారా చేస్తే పుట్టుగతులు ఉండవని రైతు కంట నీరు పెడితే ఆరాధ్యం బాగుండదని హెచ్చరించారు. అందరికీ అన్నం పెట్టే రైతుకు గిట్టుబాటు ధర కల్పించకుండా పోరాటం చేస్తున్న వారిపై కేసులు పెట్టి జైల్లో తోయడం దుర్మార్గమని, ఈ విధంగా పోరాటాన్ని అని చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతులను ముంచేసే మూడు చట్టాలు




తెచ్చి రద్దు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ప్రకటించిన అవి రద్దు చేయకపోను పండించిన పంటకి సరైన గిట్టుబాటు ధర కల్పించాలని పోరాటం చేస్తున్న వారిని అణిచివేయడం అన్యాయమని అన్నం పెట్టే రైతుని అరెస్టు చేస్తే గడ్డి తింటారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ , రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు ,జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రామకృష్ణ,లలితమ్మ, జిల్లా కౌలు రైతుల సంఘం నాయకులు రామాంజనేయులు, రామకృష్ణ, పండ్ల తోటలు రై లు శివారెడ్డి రైతు సంఘం నాయకులు చలపతి ,మనీలా వెంకట రాముడు, బుల్లే నాగేష్, రాయుడు, కృష్ణ ,యేసు రత్నం,గోపాల్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు పి ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు పి ఆర్ డి ఎస్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహకారంతో మోడల్ పేపర్ 2025 సంబంధించిన మెటీరియల్ను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వర నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఆర్ డి ఎస్ సెక్రటరీ



మాట్లాడుతూ విద్యార్థులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ మెటీరియల్ను ఈ మూడు నెలల పాటు చక్కగా అధ్యయనం చేస్తే మంచి మార్కులను సంపాదించవచ్చునని సూచించారు.



## సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని వినతి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు తహసీల్దార్ దేవేంద్ర నాయక్ కు వినతి పత్రం అందజేశారు. మర్రికొమ్మ దిన్నె, గౌకనపల్లి, వెలిచలమల, ధనియానిచెరువు పంచాయతీలలో సోలార్ నిర్మాణం కొరకు చేపడుతున్న భూ సర్వే ఆపాలని, ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న సాగు రైతులకు పట్టా లిచ్చిన తర్వాతనే సర్వే నిర్వహించాలని సిపిఐ, సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ గతంలో సోలార్ నిర్మాణం చేపట్టేటప్పుడు భూ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ భూమి ని కేటాయిస్తామని, సోలార్ లో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. మళ్ళీ సోలార్ నిర్మాణం కోసం మర్రికొమ్మదిన్నె, గౌకనపల్లి, వెలిచలమల, ధనియనిచెరువు పంచాయతీ లలోభూసేకరణ చేపట్టి రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించడం బాధా కరమని పేర్కొన్నారు. ఈ పంచాయతీలకు చెందిన గ్రామాల లో ఎక్కువ శాతం రైతులు భూమి లేని నిరుపేదలు అని, ప్రభుత్వ భూముల ను సాగుచేస్తున్న రైతులకు పట్టాలిచ్చి న తర్వాతనే భూసేకరణ చేపట్టాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రైతులకు లీజు విధానంలో పరిహారం అందించా లని డిమాండ్ చేశారు. అంతే కాకుండా మండలం లో పేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి పట్టాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నియంతృత్వ పోకడల తో సోలార్ నిర్మాణం చేపడితే రైతుల తరపున వామపక్షాలు తీవ్ర పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల సిపిఐ కార్యదర్శి జి రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి,సిపిఎం రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు ఆటో యూనియన్ నాయకుల విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర కు సోమవారం ఆయన నివాసంలో ఏపీ ఆటో డ్రైవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫైన్లను పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని, డ్రైవర్ల సాధికారత సంస్థ ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ. 15,000 లు పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసు ఆర్టిఏ దాడులు ఎక్కువయ్యాయని దాడులు తగ్గించాలని ఎమ్మెల్యే ని కోరారు. ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తారని పరిష్కారం దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ ,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఆటో యూనియన్ అధ్యక్ష ఉప ప్రధాన కార్యదర్శులు రాజు ,కృష్ణా నాయక్ ,రహంతుల్లా భాష, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాన్ని అందుకున్న మండ్లి కిషోర్ కుమార్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :నగరంలోని సి.వి.ఆర్ పాఠశాల నందు ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న డాక్టర్ మండ్లి కిషోర్ కుమార్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ చివుకుల హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారు డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ పురస్కారాన్ని మండ్లి కిషోర్ కుమార్ అందుకున్నారు. ఈ పురస్కారాన్ని వారు ఇస్రో శాస్త్రవేత్త కే.రామ్మోహన రావు, గుంటూరు జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ చేతులమీదుగా అందుకోవడం జరిగినది. ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు పాఠశాల సిబ్బంది హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.






## ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న దేగల కృష్ణమూర్తి



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సన్మాన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఎన్నికైన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ తనను సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు సభాధ్యక్షులు బిర్రు ప్రతాప్ రెడ్డి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వానపల్లి లక్ష్మి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వినోద్ రాజ్ ,పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఛాంబర్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తపు మునిరెడ్డి, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ ,పంచాయతీరాజ్ ఛాంబర్ ఇస్మాయిల్, పంచాయతీ రాజ్ ఛాంబర్ వానపల్లి ముత్యాలరావు, పంచాయతీ రాజ్ చాంబర్ వెంగమ నాయుడు , సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సింగంశెట్టి సుబ్బరామయ్య, రాజ్ ఛాంబర్ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నను కలసిన ఎమ్మెల్యే కాలవ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

### - కేంద్ర సహాయ మంత్రికి వినతి పత్రం అందజేత

మడకశిర, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లోని రాయదుర్గం నుండి కర్ణాటక లోని తుమకూరు పట్టణానికి కలిపే రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలనీ కేంద్ర జలశక్తి %�д% రైల్వే సహాయ మంత్రి వి. సోమన్నను ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల విన్నవించారు. సోమవారం . తుమకూరు లోని కేంద్ర మంత్రి సోమన్న నివాసంలో వారు మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుతగా మంత్రి సోమన్నకు వారు శాలువ కప్పి, పుష్ప గుచ్ఛం అందచేశారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ, రాయదుర్గం నుండి తుమకూరు వరకు రైల్వే లైన్ పనులు నత్తనడక ను సాగుతున్నాయని, ప్రజల చిరకాల కోరిక అయినా రైల్వే లైన్ పనులు పూర్తి చేయించాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న ను వారు విన్నవించారు. అనంతరం ఆయనకు వారు వినతి పత్రం అందచేశారు. అనంతరం కేంద్ర జలశక్తి , రైల్వే సహాయ మంత్రి వి. సోమన్నమాట్లాడుతూ, రాయదుర్గం - తుమకూరు రైల్వే లైన్ మంజూరయ్యి 15 సంవత్సరాలు గడిచిందని, అయినా ఇప్పటికి వరకు పనులు పూర్తి కాలేదన్నారు. ఈ రైల్వే పనులను వచ్చే ఏడాదిన్నరా లోపల పూర్తి చేసి రాయదుర్గం నుండి మడకశిర మీదుగా తుమకూరు వరకు రైలును నడపూతామని ఆయన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ చార్జీల బాదుడుపై 27న 'వైఎస్ఆర్‌సీపీ పోరుబాట

### - జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు

### - పోస్టర్ల ఆవిష్కరణలో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చంద్రబాబు పాలన చంద్రబాదుడుగా మారిందని అన్నారు. సోమవారం వైసీపీ అనంతపురము జిల్లా కార్యాలయంలో 'కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్ధానాలను విస్మరిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కరెంట్ చార్జీలు కూడా పెంచారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపింది. వైసీపీ పాలనలో కరెంట్ చార్జీలు పెంచారు.. మేం వస్తే పెంచము.. తగ్గిస్తాం అని ఎన్నికల సమయంలో చంద్రబాబు పదేపదే ప్రచారం చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక నవంబర్‌లో రూ.6072 కోట్ల భారం వేశారు.. జనవరి నుంచి రూ.9412 కోట్లు భారం వేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలే కాకుండా కుటీర, మధ్య తరహా పరిశ్రమలు నష్టపోయే అవకాశం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పామిడి, రాయదుర్గం, పెనుకొండ, హిందూపురంలో కుటీర పరిశ్రమలు అధికం. చార్జీల పెంపుతో అవి మూత పడే అవకాశం ఉంది. ఇప్పటికే తాడిపత్రిలో బండల ఫ్యాక్టరీలు మూసి వేస్తున్న పరిస్థితి. రైతాంగం సమస్యలపై ఈనెల 13వ తేదీన వైఎస్ఆర్‌సీపీ ఉద్యమించిన తర్వాతే ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈనెల 27వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం. ప్రజల తరఫున వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుంది. ప్రభుత్వం తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి" అని తెలిపారు.



అనంతపురము నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి నుంచి ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభమై పవర్ ఆఫీస్ వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పి ప్రజలపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలపై పన్నుల మీద పన్నులు వేయడం దుర్మార్గమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే రూ.85 వేల కోట్ల అప్పు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి మోసకారి అని అన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ మెడలు వంచేందుకు వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తోందని చెప్పారు. ఈనెల 27వ తేదీన జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదన్నారు. విద్యుత్ సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. ప్రజలను బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - హంద్రీనీవా జలాలకు హారతి పట్టిన ఎమ్మెల్యే కందికుంట

### - గ్రామాల్లో తాగునీటి సమస్యను సైతం పరిష్కరిస్తాం.. ఎమ్మెల్యే

**తలుపుల, మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తలుపుల మండలానికి చేరడం తో కొరుగుట్టపల్లి వద్ద హంద్రీనీవా కాలువలో జల హారతికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చే పురోహితులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించి జల హారతి అందింప చేశారు. పూజా కార్యక్రమం అనంతరం స్వర్గీయ ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తలుపుల, ఎన్ పి కుంట రైతుల కళ సహకారం అయిన రోజుని, కృష్ణా జలాలు కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న నేడు నెరవేరిందన్నారు. ఎన్టీఆర్ మాస పుత్రిక అని గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో పూర్తి చేసినా.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అడుగు ముందు వేయలేద న్నారు. కేవలం



తూతూ మంత్రంగా కంటితుడుపు చర్యగా ఒకటి రెండు రోజులు వదిలి రైతులకు మోసం చేశారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంబంధిత మంత్రులు చొరవతో మండలా నికి సాగునీరు సౌకర్యం కల్పించామన్నారు. ఇక్కడ రైతులు చెరువులకు నీరు అందించాలని అడుగుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి చెరువులకు నీరు అందించే విధంగా చూస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, మేజర్ గ్రామాలలో ఆరో ప్లాట్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు రావడానికి కృషి చేసిన ఇరిగేషన్, హంద్రీనీవా అధికారులు, జిల్లా యంత్రాంగం కృషి ఉందని వారి కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, కదిరి టిడిపి నాయకులు జె.ఎస్. మన్సూర్, కొమ్మెర శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, శంకర, కృష్ణ,హరి,కొండారెడ్డి, గంగరాజు, శ్రీశైలం రమణ, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అమ్మాజీ ఏళు మందమ్మ దేవత

# జల్ది పూజ ఉత్సవం

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హుల్లెకెర గ్రామంలో వెలసిన శ్రీ అమ్మాజీ ఏళు మందమ్మ దేవతకు సోమవారం జల్దీ పూజ జాతర కార్యక్రమాన్ని దేవస్థానం ఆలయ కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా కొగ్గేనరు గుడికట్టు వారు, కైవాడస్తులు అధిక సంఖ్యలో జాతరకు హాజరై సుమారు 80 మంది తల్లి బిడ్డలు అమ్మవారికి తలనీలాలు సమర్పించారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అమ్మాజీ ఏళు మందమ్మ దేవతకు ఆలయ పూజారులు, భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం తెల్లవారుజామున దేవరహళ్లి గ్రామం నుంచి సుగాలి తాండ సమీపాన గల అక్కల కట్టే వద్దకు అమ్మవారిని పల్లకిలో తీసుకెళ్లి జలది పూజ నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంటలకు దేవరహళ్లిలో అమ్మవారికి ఊయల సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవరహళ్లి పౌలీ దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించడం జరిగిందన్నారు.

ఉత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు దేవరహళ్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కామరాజు నాలుగు లక్షల రూపాయలు తన సొంత డబ్బులతో పెద్ద ఎత్తున మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె ప్రజలను, పశు సంపదను, పంట పొలాలను కాపాడేది అమ్మాజీ ఏళు మందమ్మ దేవత నేనని ఇక్కడిప్రజలు గట్టి నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,ఆలయ కమిటీ మెంబర్లు, ఆలయ పెద్దలు, కైవాడస్తులు, గుడి కట్టు పూజారులు, కొగ్గేనరు గుడి కట్టు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో బక్తాదులు పాల్గొన్నారు..

## హెల్త్ అసిస్టెంట్లకు నల్లచెరువు వైద్యుల మద్దతు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు కోల్పోయిన వందలాది ఆరోగ్య సహాయకులకు మద్దతు ప్రకటించి హెల్త్ అసిస్టెంట్ల ను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని ఆరోగ్య సిబ్బంది అందరూ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్పనా రెడ్డి మాట్లాడుతూ మల్టీపర్పస్ అసిస్టెంట్ల ఫీల్డ్ లో గ్రామాలలో ఉంటే ఏదైనా వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టే విధానం హెల్త్ అసిస్టెంట్ యొక్క వైద్య రీత్యా చాలా అవసరమని, రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ అసిస్టెంట్ల కు విస్తృత స్థాయిలో వైద్య సిబ్బంది మద్దతు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిని విధుల్లోకి తీసుకోకపోతే వందలాది మంది రోడ్డున పడే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు వారికి న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ రామచంద్రా రెడ్డి ,సూపర్వైజర్ సుధాకర్,



భారతి, రెడ్డమ్మ, చిన్నయ్య శెట్టి, శంకర, హెల్త్ అసిస్టెంట్లు సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, ఏఎన్ఎం లు సరస్వతి, రోజా, యోగీశ్వరి, రాధ, భాగ్యమ్మ, వనజ, భాగ్యలక్ష్మి, రుక్మిణి, సరస్వతి, ఈశ్వరమ్మ, ఎమ్ ఎల్ హెచ్ పి లు నస్రిన్,తస్లీమ్ భాను, సుమలత ,హరిత, శాంతకుమారి, మౌనిక, గాయత్రీ, శ్రావణి తదితరులు పిహెచ్ సిబ్బంది మద్దతు తెలియ జేశారు.

## కులాంతర వివాహం చేసుకున్నవారిని ప్రభుత్వం ఆదుకోవాలి

### - 25 లక్షల ఆర్థిక సాయం లేదా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి - డిఎచ్‌పిఎస్ అధ్యక్షుడు హనుమంత

మడకశిర, మేజర్ న్యూస్ : కులాంతర వివాహం చేసుకున్న వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ క్యాస్ట్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద రూ.25 లక్షల ఆర్థికసాయం అందించాలని అందులో సబ్సిడీ క్రింద 15 లక్షలు మరియు 10 లక్షల రూపాయల లోనూ రూపంలో ఇచ్చి కులనిర్మూలనకు తోడ్పాటునందించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక పట్టణంలోని ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ, తమిళ నాడు,కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రులు కులనిర్మూలనకు చేస్తున్న కృషి మరవలేనిదన్నారు. అదే మాదిరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆలోచన చేయాలన్నారు. ముఖ్యంగా వధూవరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



వాసులై ఇద్దరిలో ఒకరు కచ్చితంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండి అబ్బాయికి 21 ఏళ్లు పూర్తై ఉండి పెళ్లైన నెలలోపే అప్లై చేసుకున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని తొలి వివాహానికి మాత్రమే ఈ స్కీమ్ వర్తింప చేయాలన్నారు. ముఖ్యంగా వారిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వపు ఉద్యోగం ఇచ్చి ఆదుకున్నట్లయితే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న కుల నిర్మూలన సాధ్య మవుతుందన్నారు.నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా అడుగులువేసి, కుల నిర్మూలనకు కృషి చేయాలని డి హెచ్ పి ఎస్ అధ్యక్షులు హనుమంతు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.



### ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను

## సన్మానించిన ముస్లిం మత పెద్దలు

### - టిడిపితోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

### - కదిరి ప్రజల అభివృద్ధి నాకు ముఖ్యం - ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ :గత వైసిపి ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాలు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇమామ్‌కు రూ.10వేలు, మౌజన్‌కు రూ.5 వేలు వేతనం చెల్లించేందుకు ఉత్త ర్వులు జారీ చేయడంతో మైనారిటీల ఆత్మబంధువు లు ముఖ్యమంత్రి చంద్రబాబు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇమామ్లు , మౌజన్లు కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఇమాం ,మౌజన్ లకు గౌరవ వేతనాలు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియ చేస్తూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను వారి కార్యా లయంలో కలిసి పూలమాలలు వేసి, దృశ్యాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కొందరు స్వలాభం కోసం కులాన్ని మతాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడతామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల కోసం షాది మహల్ నిర్మాణానికి సొంత నిధులు వెచ్చించి పూర్తిచేసి అందించడం జరిగిందన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధిని తనకు ముఖ్యమని ఆ విధంగానే కృషి చేస్తానని తెలియజేశారు. నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కి పాటుపడతానని, ఇమామ్లు, మౌజన్లు పక్కా గృహాలు మంజూరు చేస్తామని దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, మౌజన్ కౌన్సిల్ సభ్యులు కదిరి హెరిడిటి ప్రభుత్వ ఖాజీ అన్సర్ బాషా, ఖాజీ మన్నాన్, హాఫిజ్ అక్రమ్, హాఫిజ్ షకీల్, కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఇమామ్,మౌజన్ లు పాల్గొన్నారు.

### పాఠశాల సహాయకుల పోస్టులను

## ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలి..

### ఏపీటీఎఫ్ డిమాండ్ - డిఈఓ ప్రసాద్ బాబుకు ప్రాతినిత్యం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర పాలక ఉన్నత పాఠశాలలలో మంజూరైన అన్ని రకాల పాఠశాలల సహాయకుల పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపీటీఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును కలిసి ప్రాతినిధ్యం వహించారు. అబుల్ కలాం ఆజాద్ నగరపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల అనంతపురం లో ఎస్.ఏ సోషియల్ ఉర్దూ మీడియం పోస్టు ఫిబ్రవరి నెల 2022 నుండి ఖాళీగా ఉందని, ఈ పాఠశాలలో ఒకే ఒక్క పాఠశాల సహాయకుల పోస్టు మంజూరు చేయబడిందన్నారు. ఆ పోస్టు ప్రస్తుతము ఖాళీగా ఉన్నది..139 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఒక్క పాఠశాల సహాయకులు కూడా లేనందున చాలా ఇబ్బంది కి గురవుతున్నారు. ఉర్దూ సోషల్ పాఠశాల సహాయకుల పోస్టును అనంతపురం డిఈఓ గతంలో విడుదల చేసిన టెంటటివ్ లిస్టులో కూడా ఖాళీగా చూపడం జరిగిందని, కావున శాంక్షన్ కాబడిన ఉర్దూ సోషల్ పాఠశాల సహాయకుల పోస్టును ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డీఈవో ప్రసాద్ బాబు ని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ సబ్ కమిటీ సభ్యులు ఓబులేసు బాబా ఫక్రుద్దీన్ రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి నాయకులు కలిముల్లా భాగ్యరాజ్ నస్రుల్లా ఇందాదుల్ల నారాయణ కుమార్ హనుమంత రాయుడు తిప్పే స్వామి సుహేల్ తదితరులు కోరారు.






## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్:- జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని హిందూపురం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాల పరిపాల అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు అవసరమైన ఆహార పంటలు, వాణిజ్య పంటలు ,మొదలైన వాటిని పండించే రైతులను శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం గుర్తించి వారిని సత్కరించడం ఆనందించ దగ్గ విషయం అన్నారు, ఈరోజు రైతు కుటుంబాల పిల్లలు ఉన్నత స్థానాల్లో అనగా డాక్టర్లు గాను, గొప్ప ఇంజనీర్లు గాను, దేశం గర్వించదగ్గ ఉన్నతమైన స్థానాల్లో నిలబెట్టడానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతు టేక్ లోడ్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పనిముట్లు, ఎరువులు, నూతన వంగడాలు ,సాగునీరు మొదలైన వాటిపై విశేషంగా కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి రైతులు టేకలోడు శంకర్ రెడ్డి,సూగూరు గంగాధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగరాజు ,సి బ్యాచ్ ఇన్చార్జ్ బి.టి నాగరాజు, ప్రైమరీ ఇన్చార్జ్ కాత్యాయిని, రోహిణి, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

### - దుకాణ యజమానుల సమావేశంలో పట్టణ సీఐ రాగి రామయ్య



మడకశిర, మేజర్ న్యూస్ : పట్టణంలో ని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం దుకాణల యజమానుల తో పట్టణ సీఐ రాగి రామయ్య సమావేశం ఏర్పాటు చేశారు. దొంగతనాల పట్ల దుకాణాల యజమానులు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ రాగి రామయ్య దుకాణల యజమానులకు సూచించారు. రాత్రి సమయాలలో అసాంఘిక కార్యకలాపాలు, ఇతర కార్యకలాపాల నియంత్రణ మరియు దొంగతనలా నియంత్రణకు యజమానులు దుకాణాల వద్ద నిఘా వ్యవస్థలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సీఐ రాగి రామయ్య యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పట్టణ సీఐ రాగి రామయ్య, పోలీస్ సిబ్బంది, దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కేసు నమోదు చేయాలని ఏఎస్పీకి ఫిర్యాదు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి గ్రామంలో తమను కులం పేరుతో దూషించారని ఎస్టీ బంజారాలు ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి నాయక్ ఏఎస్పీకి వినతి పత్రం అందించారు. ప్రశాంతి గ్రామానికి చెందిన మమ్మనేని వెంకట్రాముడు తమను హాస్పిటల్ వద్ద ఉన్న ప్రధాన కూడలిలో తమ మనోభావాలు దెబ్బ తినేలా కులం పేరిట దూషిస్తున్నాడని తెలిపారు. ఇదే కాకుండా తమ ఇంటిలోని ఆడవారిని సైతం తిట్టడం జరిగిందన్నారు. గిరిజనులను లక్ష్యంగా చేసుకొని కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడుతున్నారన్నారు. ఇదే విషయమై పలుమార్లు ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించామని, అయినా కానీ తన వైఖరి మార్చుకోవడం లేదన్నారు. వెంకట్రాముడు గిరిజనులు అంటే చిన్న చూపు చూస్తున్నాడని, మహిళలు అంటేనే మర్యాద లేకుండా మాట్లాడుతున్నాడని, తాము కూడలిలో కనిపిస్తే చాలు తిట్టడం మొదలు పెడుతున్నాడని ఆరోపించారు. కాబట్టి ముమ్మనేని వెంకటరాముడుపై ఎస్టి కేసు నమోదు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, కృష్ణా నాయక్, శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

### - విజేతలకు బహుమతులు అందించిన అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



హిందూపురం మేజర్ న్యూస్:-ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ఇటీవల మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం అదనపు జిల్లా జడ్జి బహుమతుల అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ, చదువు మానవ మనుగడకు ఎంతో ప్రధానమన్నారు. అదే సమయంలో విద్యను ఉద్యోగం కోసం కాకుండా విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి చట్టాలపై కనీస స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై ఎంతోమంది తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా వెట్టి చాకిరి, బానిసత్వం వంటి సాంఘిక దురాచారాలను కూడా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి చేరుకొని సమాజాభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అందించాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడం వల్ల బాల్య వివాహాలను అరికట్టడం, ర్యాగింగ్ కు పాల్పడితే చోటుచేసుకుని దుష్పరిణామాలు తదితర అంశాలపై అవగతం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్.డి .జి.ఎస్ కళాశాలలో విజేతలుగా నిలిచిన షమీం తాజ్, నందిని, హేమలత, పావని, ముబారక్, అంజలీలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలో విజేతలుగా నిలిచిన మానస, జయలక్ష్మి, లావణ్య, బిందు, పూజిత, పల్లవి లకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, సంతోషి కుమారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ బాబు, ఆయా కళాశాల అధ్యాపకులు అనిల్, పద్మజ, హిమబిందు, లోక్ అదాలత్ సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 12న ఏపీయూడబ్ల్యూజే మహాసభ

### - ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ తో పాటు పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు హాజరు



**ధర్మవరం మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం జనవరి 12వ తారీకున ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్మవరంలో భారీ ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం జిల్లా కమిటీ తో పాటు ధర్మవరం డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు సోమవారం మంత్రి సత్య కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో శ్రీ సత్య సాయి జిల్లా విస్తృత మహాసభ నిర్వహించనున్నామని అందుకు మీరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా,డివిజన్ కమిటీలు అభ్యర్థించారు. అందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించి జనవరి 12న మీరు తలపెట్టే మహత్కార్యానికి తప్పకుండా హాజరవుతారని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు వీరుతో పాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా మంత్రి సవితమ్మ, ఐ ఎన్ పి ఆర్ మంత్రి పార్థసారధి, వీరితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరయ్యేలా తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు అంతేకాకుండా పాత్రికేయుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం పట్ల పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు ఈ మహాసభకు సహాయ సహకారాలు కూడా తమ వంతు ఉంటాయని పాత్రికేయుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఈ మహాసభ ఏర్పాట్లపై తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ రావును పాత్రికేయులు అభినందించారు. మంత్రి సత్య కుమార్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్లయ్య, బాబు,జిల్లా ఉపాధ్యక్షులు జయ నందన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఉద్దండం చంద్రశేఖర్, ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, అజయ్ చౌదరి తో పాటు డివిజన్లోని అన్ని మండలాల వివిధ పత్రికల పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన

### - వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి - పట్టణ సీఐ రాగి రామయ్య



మడకశిర, మేజర్ న్యూస్ :వాహన దారులు రోడ్డు నియమాలు పాటించి, ప్రాణాలను కాపాడుకోవాలని పట్టణ సీఐ రాగి రామయ్య వాహనాదారులకు సూచించారు . స్థానిక పట్టణం లోని సోమవారం సాయంత్రం అంబేద్కర్ సర్కిల్ వద్ద ధ్వీచక్ర వాహన దారుల తో ఆయన మాట్లాడుతూ, వాహన దారులు తప్పని సరిగా రోడ్డు నియమాలు పాటించాలన్నారు.సాఫీ ప్రయాయాణికి ఇబ్బంది కలిగించే చర్యలైన మొబైల్ ఫోన్ వాడకం మరియు ప్రయాణంలో మద్యం సేవించడం అదేవిధంగా దూర ప్రయాణాలలో నిద్ర మత్తువలన ప్రమాధాల బారిన పడి అధికంగా మృతవాతపడుతున్నారన్నారు. అదేవిధంగా ధ్వీచక్ర వాహనధారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి వాహనం నడపాలన్నారు. వాహన దారులు వాహన రికార్డు లను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహన రికార్డులు లేకపోయినా మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన అదే విధంగా ధ్వీచక్రం పై ముగ్గురు ప్రయాణించిన వారిపై మొదటి సారి పట్టుబడితే చలానా విధిస్తామని, అదేవిధంగా మూడవసారి పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేసి, వాహనదారుడిని జైలుకు పంపుతామని సీఐ రాగి రామయ్య వాహనదారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సీఐ రాగి రామయ్య, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# పిజెటిఏయు వజ్రోత్సవ వేడుకల్లో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి..



మడకశిర మేజర్ న్యూస్:ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జరిగిన వజ్రోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సి, డబ్ల్యూ,సి,మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతూ..విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జానయ్యకు మరియు బోధన బోధనేతర సిబ్బందికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ జాతీయ వ్యవసాయ దినోత్సవం రోజు వ్యవసాయ విద్యార్థుల మధ్య గడపడం నాకు మిక్కిలి సంతోషం కలిగించిందంటూ రఘువీరారెడ్డి తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిడిపి నాయకులు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , మండల కన్వీనర్ అశోక్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం విఐపి దర్శనం లో సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు.

# కల్లూరులో రెవిన్యూ సదస్సు



లేపాక్షి, మేజర్ న్యూస్ : చోళ సముద్రం గ్రామ పంచాయతీ రచ్చకట్ట వద్ద రెవిన్యూ సదస్సు మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి గ్రామ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా మ్యుటేషన్స్ కొరకు 02దరఖాస్తులు, క్యాస్ట్ సర్టిఫికెట్ కొరకు 04 దరఖాస్తులు, ఇన్కమ్ సర్టిఫికెట్ కొరకు 01 దరఖాస్తు, రీప్లేస్మెంట్ పట్టాదారు పాస్ బుక్ కొరకు 01 దరఖాస్తు, మొత్తం 8మీద దరఖాస్తుల అందినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రెవిన్యూ ఎండోమెంట్ అటివిశాఖ ఇతరులు నాయకులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన ఉండాలి

అగలి మేజర్ న్యూస్: విద్యార్థులు వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జాఫర్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకల లో భాగంగా సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జాఫర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులు వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా మోసపోవడానికి అవకాశం ఉండదని తెలియజేశారు. మోసపూరిత ప్రకటనలపై జాగ్రత్త వహించాలని, మనం తీసుకునే ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని,తయారు తేదీని పరిశీలించాలని తెలియజేశారు. వినియోగదారులు ప్రతినిత్యం జాగ్రత్త వహించి తమకు సమస్యలు ఉత్పన్నమైతే వినియోగదారుల ఫోరం ను ఆశ్రయించాలని తద్వారా న్యాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రలేఖనం గీసి పాఠశాల హెచ్ఎంకు అందజేత

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎల్ఆర్జి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎం దివ్య గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఆర్ట్స్ వేసి పాఠశాల హెచ్ఎం ప్రసాద్ కు సోమవారం విద్యార్థిని అందజేశారు. హెచ్ఎం విద్యార్థిని దివ్యను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థిని ఎం దివ్య విద్యతో పాటు చిత్రలేఖనంలో తన ప్రతిభను చాటుతూ పురం, జిల్లా జడ్జి చేతులమీదుగా అవార్డులను అందుకొని వారి ఆశీస్సులు కూడా పొందిందని అన్నారు. ముమ్మందు దివ్య మంచి విద్యాభ్యాసంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తనకున్న కళాపోషణతో అందరి ఆశీస్సులతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఆర్ జి పాఠశాల సిబ్బంది, తదితరులు విద్యార్థిని దివ్య ను అభినందించారు.



# రాత్రి వేళల్లో తాళం వేసిన నివాసాలే టార్గెట్..

**- ఇద్దరు ముద్దాయిలు అరెస్టు.. - 197 గ్రాముల బంగారు స్వాధీనం... - వివరాలు వెల్లడించిన ఎస్పీ రత్న**





హిందూపురం మేజర్ న్యూస్:- సత్య సాయి జిల్లా హిందూపురం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి 18 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు.

హిందూపురం పట్టణంలో పలుచోట్ల చోరీల కేసుల్లో ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్ వారి వద్ద నుంచి 197 గ్రాముల 18 లక్షలు విలువచేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి రత్న వివరాలు వెల్లడించారు. హిందూపురం వన్ టౌన్, టూ టౌన్, రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు కేసులలో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశామని ఇందులో ఒక మహిళ ముద్దాయి రూరల్ అప్డేట్ పరిధిలో ఒక రెస్టారెంట్లో మహిళ ముద్దాయి 37 గ్రాముల బంగారాన్ని దొంగలించినట్లు ఎస్పీ వెల్లడించారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలు సుమారు 18 లక్షల విలువ గల బంగారం ఆభరణాలు భోజనం చేసుకొని ఈ ముద్దాయిలకు గత నెలలో చిలమత్తూరు మండలంలో గ్యాంగ్ రేప్ లో అరెస్ట్ అయిన ఇద్దరు ముద్దాయిలకు ఈ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించి వారిని కూడా ఈ కేసుల్లో ముద్దాయిలుగా చేర్చడం జరిగిందని ఎస్పీ తెలిపారు . ఎస్పీ తెలిపిన వివరాల మేరకు హిందూపురం 2 టౌన్,1 టౌన్, రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముద్దాయిలు పెద్ద ఎత్తున దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్పీ వెల్లడి.హిందూపురం పలు ప్రాంతంలో ఇళ్లకు తాళాలు వేసిన వాటిని టార్గెట్ చేసుకొని రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుండి రూ.15,20,000 లక్షల విలువచేసే 197 గ్రాముల బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ వెల్లడించారు .సోమవారం హిందూపురం టూ టౌన్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ కేవీ మహేష్ తో కలిసి ఎస్పీ ఈ చోరీ కేసు వివరాలను మీడియాకు తెలియజేశారు.అరెస్ట్ అయిన ముద్దాయిలు 1) ఎస్.అల్లాబకాష్ (38 ), తండ్రి ఎస్.నజీర్ సాట్ , రహమత్పూర్, హిందూపురం టౌన్ నివాసి,2) సయ్యద్ నూరుల్లా, ( 38) తండ్రి సయ్యద్ రహీం సబ్ , రహమత్పూర్, హిందూపూర్ టౌన్ నివాసి,3) ఆర్. భువనేశ్వరి(26) భర్త: శివ, విద్య నగర్, హిందూపూర్ టౌన్ తూముకుంట చెక్ పోస్ట్, హిందూపూర్ మండలం

## అరెస్ట్ కావలసిన ముద్దాయిలు

1) ఎరికాల కావడి నాగేంద్ర ఏ నాగ ఏ రోబో, వయస్సు 38 సంవత్సరాలు, తండ్రి లేట్ కావడి నాగప్ప ఏ షేర్ నాగప్ప, గుడ్డం, త్యాగరాజనగర్, శివాలయం రోడ్, హిందూపూర్ టౌన్.2) సాకే ప్రవీణ్ కుమార్ ఏ కాలా, వయస్సు 20 సంవత్సరాలు. తండ్రి సాకే శివ ప్రసాద్, శివాలయం రోడ్, గుడ్డం త్యాగరాజనగర్, హిందూపూర్ టౌన్.

3) దాకలి శ్రీనాథ్ ఏ శ్రీనివాసులు, వయస్సు. 22 సంవత్సరాలు తండ్రి వెంకటేష్ ఏ వెంకటేశులు, కల్లూరు గ్రామం, లేపాక్షి మండలం. ప్రస్తుతం హిందూపూర్ టౌన్ త్యాగరాజనగర్లోని గుడ్డం ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.

హిందూపూర్ టౌన్ రహమత్పూర్ కు చెందిన ఎస్ అల్లాబకాష్, సయ్యద్ నూరుల్లా గుడ్డం ఏరియా, హిందూపూర్ టౌన్ కు చెందిన ఎరుకల కావడి నాగేంద్ర, ప్రవీణ్ ఏ కాల, దాకలి సినా ఏ శ్రీనాథ్ తాగుడు కు, చెడు వ్యసనాలకు బానిస అయి, తమ చెడు వ్యసనాలకు డబ్బు ఇచ్చే వారు ఎవరూ లేకపోవడముతో, మద్యం తాగడానికి డబ్బు లేకపోవడముతో ఏదో విధముగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యముతో సులభంగా దొంగతనాలు చెయ్యవచ్చని నిర్ణయించుకుని, కొంత కాలము నుండి హిందూపురం పట్టణము, పరిసర పగటి పూట బీగలు వేసిన ఇళ్లను గమనించి, రాత్రి పూట ఇంటి తలుపులను, ఇళ్ళలో ని బీరువాలను పగులగొట్టి బంగారు ఆభరణాలను , ఇతర విలువైన వస్తువులను దొంగతనం చేసి, దొంగతనం చేసిన ఆభరణాలను అమ్ముకొని వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొని వారి జల్సాలకు వాడుకునేవారు.

## అరెస్ట్

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పి వి.రత్న ఆదేశాల మేరకు, హిందూపూర్ డి ఎస్ పి కే.వి.మహేష్ పర్యవేక్షణలో సోమవారం అనగా తేది 23.12.2024 రాబడిన సమాచారం మేరకు హిందూపూర్ రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ జి.అబ్దుల్ కరీం, హిందూపూర్ రూరల్ అప్ గ్రేడ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు వారి సిబ్బంది ఏ ఎస్ ఐ అక్బర్ సాబ్, హెడ్ కానిస్టేబుల్స్ సత్యనారాయణ, సునీల్ నాయక్, మహేష్, కానిస్టేబుల్స్ రంగ స్వామి, సాయి, చంద్ర, అశోక్, సుబ్బు, పై ముద్దాయిలను చాకచక్యంగా అదుపులోనికి తీసుకొని విచారించి, హిందూపూర్ టౌన్, ఆటో నగర్ క్రాస్ వద్ద అరెస్టు చేసి, బంగారు అభరాణాలను ముద్దాయిల నుండి రికవరి చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భగా హిందూపూర్ డిఎస్పి కే. వి.మహేష్ ,రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ జి. అబ్దుల్ కరీం ను హిందూపూర్ రూరల్ అప్ గ్రేడ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న అభినందించడంతో పాటు రివార్డులకు ఎంపిక చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం ముచ్చలివిడిగా బైకులను రైడ్ చేస్తూ అతివేగంగా వీలింగ్ ప్రదర్శనలు చేస్తూ రోడ్డుపై పయనిస్తున్న పలు యువకులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు యువత చెడుదారులు పట్టి చెడిపోకూడదని , ఈ సమయాన్ని చదువు పైన , తల్లిదండ్రులకు సహాయాలు చేయడం పైన అదే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల పైన దృష్టిని సాధించి విద్యాబుద్ధులు నేర్చుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి చేయాలని ఆమె హితబోధలను పలికింది.





# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## - హాజరైన కలెక్టర్ , ఎంపీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , అర్బన్ ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని అరవింద నగర్ లో ఉన్న సి.యస్.ఐ. హొలి ట్రినిటి చర్చ్ లో సోమవారం రాత్రి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ , అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరుగుపొరుగు వారిని ప్రేమతో చూడాలని, వారు తిరిగి ప్రేమను పంచుతారని, క్రిస్మస్ ను ఆనందంగా జరుపుకోవాలన్నారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్రిస్మస్ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ అని, బైబిల్ లో సాటి మానవులను ప్రేమించాలని చెప్పడం జరుగుతోందన్నారు. బైబిల్ ని చదువుకొని సమాజంలో మార్పును తీసుకురావాలన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతికి, ప్రేమకు చిహ్నంగా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ గా జరుపుకుంటున్నామన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఫాస్టర్లకి 5 వేలు రూపాయాల గౌరవ వేతనం ఇచ్చేవారని, దానిని 8 వేల రూపాయలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచడం జరిగిందని, ఇందుకు సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఆనందంగా క్రిస్మస్ ను జరుపుకోవాలని, కలసిమెలసి జీవించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), ఎంపీ, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు క్రిస్మస్ వేడుకల కేక్ ను కట్ చేశారు. అంతకుముందు క్యాండిల్ వెలిగించి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)కి, ఎంపీ, ఎమ్మెల్యేకి శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే పాస్టర్లను, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డిని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాసు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, క్రిస్టియన్ మైనార్టీ డిపిఎం మధుసూదన్ రెడ్డి, సి.యస్.ఐ. హొలి ట్రినిటి చర్చ్ ఫాదర్ బెన్హార్ బాబు, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, తహసిల్దార్ హరికుమార్, పాస్టర్ లు భాస్కర్, జాన్ సుధీర్, కృపాదాసు, జాన్ సుధాకర్, విజయరాజు, క్రిస్టియన్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు

## - ఒక్కరోజే 2.25లక్షల రూపాయల విరాళం - ఎమ్మెల్యే దగ్గుపాటికి అందజేసిన టీడీపీ నాయకులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు అందాయి. మూడవ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు బోయ నాగరాజు 75 వేలు, 44వ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు రాజేష్, 6వ డివిజన్ చెందిన వెంకటస్వామి 50వేలు, 50వ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు నరేంద్ర చౌదరి 50 వేలు అందజేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఈ విరాళాలు అందించారు. విరాళాలు అందించిన టీడీపీ నాయకుల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. అనంతరం నాయకులతో విడివిడిగా సమావేశమై.. సభ్యత్వ నమోదు పురోగతి గురించి ఆరా తీశారు. ఇప్పటికీ కొన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు వెనుకబడి ఉన్నారని.. ఇందుకు కారణాలేంటో చెప్పాలన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని.. కానీ ఇంకా చాలా మంది ఆ దిశగా వారిని ప్రోత్సహించలేదన్నారు. కొన్ని చోట్ల పేదలకు సభ్యత్వాల నమోదు చేయించేందుకు మనమే చొరవ



తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున విరాళాలు కూడా ఇస్తున్నారని.. సభ్యత్వాల నమోదులో మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి దాడి శ్రీనివాసులు, నాగు, కడ్డీ శీనా, కార్పెంటర్ నారాయణ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఎం యూనివర్సిటీ అడ్మిషన్ పార్టనర్‌గా కెరీర్ అభిమన్య

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కెరీర్ అభిమన్య,అనంతపురం నుండి ఐటిఎం యూనివర్సిటీ ప్రత్యేక దక్షిణ భారతదేశ అడ్మిషయన్ భాగస్వామిగా కెరీర్ అభిమన్య , చంద్ర హాస్పిటల్ ప్రక్కన, అనంతపురం. అడ్మిషన్ 2025-26 నిర్వహించడానికి ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఐటిఎం యూనివర్సిటీ 2025-26 అకడమిక్ సంవత్సరం కోసం అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, బీఎస్సీ అగ్రికల్చర్ కోసం అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐటిఎం యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ రవి శర్మ,




అడ్మిషన్ కోఆర్డినేటర్ యాశిష్, స్మార్ట్ ఛాయిస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సి.ఇ.ఒ కృష్ణ మూర్తి, కెరీర్ అభిమన్య సి.ఇ.ఒ వీరగర్జన్ పాల్గొన్నారు.



# నేడు ఎల్కెపిలో మహమ్మద్ రఫీ శత జయంతి వేడుకలు...

## - అమర గీతాలతో ఘన స్వరాంజలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సుప్రసిద్ధ గాయకులు దివంగత మహమ్మద్ రఫీ శత జయంతి వేడుకలు మంగళవారం సాయంత్రం స్థానిక లలిత కళా పరిషత్ లో ఎల్ కె పి కార్యదర్శి లాయర్ పద్మజ సౌజన్యంతో సాదియా ఫుడ్ క్యాటరింగ్ అధినేతలు డిస్కో బాబు, షబానా, రాంబో స్టూడియో అధినేత అస్లాం భాష సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. మహమ్మద్ రఫీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఆయన ఆలపించిన అలనాటి మేటి మధుర గీతాలను ప్రముఖ గాయకులు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులందరూ ఆహ్వానితులే అని అస్లాం భాష తెలిపారు.

# జిల్లా ఛాంపియన్లుగా లేపాక్షి జట్టు



లేపాక్షి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ సౌజన్యంతో గత మూడు నెలలుగా ఉమ్మడి జిల్లాలలోని ఫుట్బాల్ పోటీలు పాల్గొని జిల్లా చాంపియన్లుగా మండలం కేంద్రంలోని స్థానిక ఓరియంటల్ పాఠశాల విద్యార్థులు అండర్ 12భాగంలో ఐదు మంది గ్రీష్మ, సంహిత, శ్వేత, లాస్య అలాగే అండర్ 16 విభాగంలోరేఖ పూజిత ప్రణతి మిగిలిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇచ్చారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విసి గిరి సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజనేయులు, సురేష్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గవి మఠం సహాయ కమిషనర్‌గా కె.రాణి

## - గవి మఠం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ గా తనకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ విజయవాడ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఉరవకొండ దేవదాయ శాఖ తనిఖీ అధికారి కె. రాణి తెలిపారు. సోమవారం సాయంత్రం కె రాణి గవి మఠం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్నారు. గవి మఠం సిబ్బంది సహాయ కమిషనర్ కె. రాణి కి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతవరకు అనంతపురం దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు గవి మఠం సహాయ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించిన విషయం పట్టణ ప్రజలకు విధితమే. గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములు ఆదేశాల మేరకు గవి మఠం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కె. రాణి తెలిపారు. గవి మఠం అభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రజలు తనకు పూర్తి సహకారం అందించాలని సహాయ కమిషనర్ కోరారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో దేవదాయ శాఖ నుంచి అవసరమైన నిధులు సేకరించి గవి మఠం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సహాయ కమిషనర్ కె. రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, కరి బసి, గణేష్, అర్చకులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

